ప్రజాశక్తి
శనివారం 9 ఆగస్టు 2025 | 8 పేజీలు
ఎన్‌టిఆర్ | కృష్ణా

విజయవాడలో జరిగిన ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, భారత్ బచావో నాయకులు భాస్కరరావు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి శ్రీనివాస్, సిపిఎం రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబురావు, వి.ఉమామహేశ్వరరావు, జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ తదితరులు

అయ్యో...విఎంసి !!

- కరెంట్ బిల్లులు కట్టలేని దుస్థితి
- ఆరు నెలల్లో రూ.35 కోట్ల బకాయిలు
- నిండుకున్న ఖజానా
- అన్ని ఖర్చులకూ సాధారణ నిధులే దిక్కు

విజయవాడ నగర పాలక సంస్థ కార్యాలయం

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ ఖజానా దయనీయ స్థితిలో ఉంది. కనీసం నెలవారీ విద్యుత్ బిల్లులు కూడా చెల్లించే పరిస్థితి లేకుండాపోయింది. ఏకంగా ఆరు నెలల నుండి విద్యుత్ బిల్లులు చెల్లించడం లేదు. నెలకు రూ.5.5 కోట్ల చొప్పున సుమారు రూ.35 కోట్ల వరకు విద్యుత్ సంస్థకు చెల్లించాల్సి ఉన్నట్లు తెలిసింది. దీనిపై నగరపాలక సంస్థ అధికారులు సంబంధిత విద్యుత్‌శాఖ అధికారులకు ప్రతి నెలా ఏదో ఒక కారణం చెబుతూ వాయిదా వేసుకుంటూ పోతున్నారు. సాధారణంగా ఒకటి రెండు నెలల బిల్లులు బకాయి ఉంటేనే విద్యుత్ శాఖ అధికారులు జరిమానా విధించి కనెక్షన్ కట్ చేసి సరఫరా నిలిపివేస్తారు. అయితే నెలల తరబడి విద్యుత్ బకాయిలు చెల్లించకపోయినా విఎంసి పట్ల కొంత ఉదాసీనంగా వ్యవహరిస్తూ చూసీచూడనట్లు ఉంటున్నారు. విఎంసి కార్యాలయాలకు ఇంకా స్మార్ట్‌మీటర్లు బిగించలేదు. వీటిని ఏర్పాటు చేస్తే రెండు రెట్లు అదనంగా బిల్లు వచ్చేదనే చర్చ అధికారుల్లో జరుగుతోంది. నగరంలోని మూడు నియోజకవర్గాల పరిధిలో నగరపాలక సంస్థకు సంబంధించి 533 విద్యుత్ మీటర్లు ఉన్నాయి. 38,640 వీధి లైట్లు ఉన్నాయి. విఎంసి ప్రధాన కార్యాలయంతోపాటు మూడు సర్కిల్ కార్యాలయాలు, డివిజన్లలోని సచివాలయాలు, పబ్లిక్‌హెల్త్ సెంటర్లు, 42 డిబి స్టేషన్లు, మరో ఏడు సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు (ఎస్‌టిపి), నీటి సరఫరాకు వంద వరకు బూస్టర్లు పని చేస్తుంటాయి. హెడ్ వాటర్ వర్క్స్, ఇతర స్టేషన్లు, ఓవర్‌హెడ్ ట్యాంక్‌లకు మంచినీటి సరఫరా, డ్రైనేజి పంపింగ్ స్టేషన్లు, ఆఫీసు కార్యాలయాలు, సచివాలయాలు, తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం, పార్కులు, దండమూడి రాజగోపాల్ ఇండోర్ స్టేడియం, ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం, మాకినేని బసవపున్నయ్య స్టేడియం, పటమట రామకోటయ్య ఇండోర్ స్టేడియం, విఎంసి కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ హాళ్ల తదితర విఎంసి ఆధీనంలో వాటికి విద్యుత్ బిల్లులను నగర పాలక సంస్థ చెల్లిస్తోంది. వీటన్నింటికీ కలిపి నెలకు రూ.5.5 కోట్లకుపైగా విద్యుత్ బిల్లు వస్తుందని అధికారులు చెబుతున్నారు. అయితే విద్యుత్ వాడకంలో పెద్దఎత్తున దుబారా కూడా ఉంటుందని తెలిసింది. విఎంసి ప్రధాన కార్యాలయంతోపాటు మరికొన్ని కార్యాలయాల్లో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసి వినియోగిస్తున్నారు. అటు అభివృద్ధి పనులకు, ఇటు విద్యుత్ బిల్లుల ఖర్చుతోపాటు కార్యాలయాల నిర్వహణ తదితరాలకు సాధారణ నిధి నుండే ఖర్చు చేస్తున్నారు. మరోవైపు విఎంసికి వివిధ రూపాల్లో జరిగే నెలవారీ సమా ఖర్చుల్లో పొంతన ఉండటం లేదని తెలిసింది. ప్రతి నెలాఖరులో.... వచ్చే నెల చెల్లింపులకు సంబంధిత విభాగం అధికారులు సర్కస్ ఫీట్లు చెస్తున్నట్లు తెలిసింది. ఏ బిల్లు ఇవ్వాలి, ఏ బిల్లు ఆపాలి అని ప్రతి నెలా మొదటి వారం పది రోజుల వరకు ఆందోళనలో ఉంటారని తెలిసింది. వివిధ రకాల పన్నుల రూపంలో ప్రజల నుంచి ముక్కుపిండి వసూలు చేసే ఆదాయమే ఖర్చులకు వినియోగిస్తున్నట్లు తెలిసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రాంట్లు, ఆర్థిక సంఘం నిధులు తదితర రూపాల్లో వందల కోట్ల రూపాయలు ఎన్నో ఏళ్ల నుండి విఎంసికి రావడంలేదు. స్ట్రామ్ వాటర్ డ్రైనేజి పథకం నిధులు రూ.289 కోట్లు, 15వ ఆర్థిక సంఘం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గ్రాంట్లు తదితర రూపాల్లో విఎంసికి సుమారు రూ.700 కోట్ల నుండి రూ.800 కోట్ల వరకు ఏడెనిమిది వందల కోట్ల వరకు రావాల్సి ఉంది. వీటిని తీసుకురావాలనే శ్రద్ధ, చిత్తశుద్ధి స్థానిక ప్రజాప్రతినిధులకు, నగరపాలక సంస్థ పాలకవర్గం, ప్రధాన ప్రతిపక్షం టిడిపికి ఏకోశానా లేదనే విమర్శలు వస్తున్నాయి. ఏదిఏమైనా విఎంసి ఖజానాకు నిధులు జమయ్యేలా ప్రజాప్రతినిధులు ప్రయత్నించాలని నగర ప్రజలు కోరుతున్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి

- ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ నేతల పిలుపు
- విజయవాడ, మచిలీపట్నంలో ధర్నాలు

ప్రజాశక్తి - విజయవాడ, మచిలీపట్నం అర్బన్ : కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా పోరాడి ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యాన శుక్రవారం విజయవాడ, మచిలీపట్నంలో నిరసన కారక్రమాలు చేపట్టారు. విజయవాడ అలంకార్ సెంటర్‌లోని ధర్నాచౌక్, మచిలీపట్నం నవకళా సెంటర్లలో ధర్నా చేశారు. ఎస్ఐఆర్ పేరుతో అర్హులైన ఓటర్ల అక్రమ తొలగింపు ఆపాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, డొడ్డిదారిన ఎన్ఆర్‌సి అమలును ఆపాలని ఆందోళనకారులు నినాదాలు

(మిగతా 2లో)

మచిలీపట్నంలో జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

జోరుగా ఇసుక అక్రమ రవాణా

హైదరాబాద్, ఖమ్మం ప్రాంతాలకు తరలింపు

ప్రజాశక్తి- నందిగామ : ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ రెవెన్యూ సబ్ డివిజన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా యధేచ్ఛగా సాగుతోంది. మునేటి తీర ప్రాంతంలో రాత్రి సమయాల్లో ఇష్టానుసారంగా గుట్టుచప్పుడు కాకుండా లారీల్లో లోడ్‌చేసి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్, ఖమ్మం తదితర ప్రాంతాలకు తరలిస్తున్నారు. భారీగా సొమ్ములు ఆర్జిస్తున్నారు. రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఇసుకకు డిమాండ్ ఉంటోంది. దీంతో ఇసుక అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. మునేటి పరిధిలో కీసర, కంచెల, మొగులూరు, మునలూరు తదితర ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు వర్షాకాలంలో అక్కడ తవ్వకాలు గడపకూడదు. కానీ నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది ఇసుక మాఫియా మునేటిలో ఇసుక తవ్వుతున్నారు. కంచల, అనాసాగరం, అంబారుపేట, పెనుగంచిప్రోలు, శనగపాడు తదితర ప్రాంతాల్లో అక్రమార్కులు ఇసుకకు అక్రమంగా తవ్వుతున్నారు. లారీలకు భారీగా లోడ్ చేస్తూ ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. వత్సవాయి మండలం మునేటి పరిసరాల్లోని కన్నెవీడు, సింగవరం, పోలేపల్లి తదితర గ్రామాల్లో ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తున్నారు. పలు ఇసుక ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం కూడా చేసుకున్నారు. ఇసుక అక్రమ రవాణా ద్వారా నందిగామలో కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయని తెలిసింది. అధికారి టిడిపి నాయకుల ఆదేశాలతోనే

(మిగతా 2లో)

కన్నెవీడు గ్రామంలో ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్న ఇసుక

వైఎస్‌ఆర్ విగ్రహం కూల్చివేత

నందిగామలో వైసిపి నేతల నిరసన

వార్త 6లో

12న క్యాంపస్ డ్రైవ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : 'ఎన్‌టిఆర్ వికాస' ఆధ్వర్యాన ఈనెల 12వ తేదీన నగరంలోని కలెక్టరేట్‌లోని తమ కార్యాలయంలో 'క్యాంపస్ డ్రైవ్' నిర్వహించనున్నట్లు ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈజాబ్ డ్రైవ్‌లో 24X7 ఎఐ మల్టీనేషనల్ కంపెనీలో వాయిస్ ప్రాసెస్ అసోసియేట్, నాన్ వాయిస్ చాట్ ప్రాసెస్ అసోసియేట్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు. బిటెక్, బీకాం, బిఎస్‌సి, ఎంసిఎ, డిగ్రీ, పిజి 2023, 2024, 2025 సంవత్సరాల్లో ఉత్తీర్ణులైన, ఏదైనా ఎక్స్‌పీరియెన్స్ (బీపీఓ) 0 నుండి 2 సంవత్సరాలు అర్హత ఉన్న అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. వీరికి నెలకు రూ.17,770 నుండి రూ.22 వేలు ప్లస్ రూ.5 వేల బోనస్, ఉచిత ప్రయాణం (పిక్ అండ్ డ్రాప్), మొదటి 3 నెలలు ప్రొబిషన్ పీరియడ్ పూర్తయిన తర్వాత శాలరీ ఇంక్రిమెంట్ ఉఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 12వ తేదీ ఉదయం 9 గంటలకు 'ఎన్‌టిఆర్ వికాస' కార్యాలయం, కలెక్టరేట్, విజయవాడ చిరునామాలో సర్టిఫికెట్ల జిరాక్సులతో హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9849465427 ఫోన్ నెంబరులో సంప్రదించాలని ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు సూచించారు.

10న విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ : గవర్నరుపేట ఎంజి రోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో ఈనెల 10వ తేదీన డ్రాయింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారిణి కె.రమాదేవి తెలిపారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాలల విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఠాగూర్ గ్రంథాలయం, బ్రైట్ మైండ్స్ సంయుక్త నిర్వహణలో లయన్స్ క్లబ్ (విఆర్‌కె వాణిజ్య) వారి ఆధ్వర్యంలో కెజి విద్యార్థుల నుండి 10వ తరగతి విద్యార్థులకు వరకు డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. కెజి, 1వ తరగతి విద్యార్థులకు కలర్ ఫిల్లింగ్, 2, 3, 4 తరగతుల విద్యార్థులకు నేషనల్ ఫ్లవర్, 5, 6, 7 తరగతుల వారికి యూనిటీ ఇన్ డైవర్‌సిటీ, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు శాల్యూట్ టు సోల్జర్స్ అంశాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు రిజిస్ట్రేషన్ కోసం 9392993084 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

జగన్‌కు రాఖీ కట్టిన మేయర్

ప్రజాశక్తి - విజయవాడ

రాఖీ పండుగను పురస్కరించుకొని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి శుక్రవారం రాఖీ కట్టారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో జగన్మోహన్‌రెడ్డిని కలిసిన మేయర్ భాగ్యలక్ష్మి ఆయనకు రాఖీ కట్టి, స్వీట్ తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు. సోదరభావానికి, సామరస్యానికి, సామాజిక ఐక్యతకు రాఖీ పుండగ ప్రతీకని మేయర్ ఈసందర్భంగా పేర్కొన్నారు. తనకు రాఖీ కట్టిన మేయర్‌ను జగన్మోహన్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సిఎం జగన్మోహనరెడ్డికి రాఖీ కడుతున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి

కంపాక్టర్ బిన్లను పెంచండి

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో వ్యర్థాలు ఎక్కువగా వచ్చే ప్రాంతాలలో కంపాక్టర్ బిన్ల సంఖ్యను పెంచాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం ఆదేశించారు. లబ్బీపేట వాటర్ ట్యాంక్ రోడ్డు, ఏర్ర మేడ రోడ్డు, బోయపాటి మాధవరావు వీధి, క్రీస్తు రాజు పురం, డెంటల్ కాలేజ్ రోడ్డు, గవర్నమెంట్ హాస్పిటల్ సర్వీస్ రోడ్డు, బి ఆర్ టి ఎస్ రోడ్డు, నరసరాజు రోడ్డు, అయోధ్య నగర్ ప్రాంతాల్లో ఆయన శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బోయపాటి మాధవరావు వీధిలో కంపాక్టర్ బిన్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు

నగరంలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం.ధ్యానచంద్ర

వ్యర్థాలను తొలగించాలన్నారు. అనంతరం అయోధ్యనగర్‌లో అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు.

CHANGE OF NAME

I, PURUSHOTTAPATNAM SHAIK SHAGERA BHANO D/o PURUSHOTTAPATNAM SHAIK ABDUL VAHAB (old name) residing at 18-207, Plot No.301, Marva Enclave, Near Madina Masjid, Sidiq nagar, Sanath Nagar, Vijayawada, NTR District, Andhra Pradesh-520007. My Name has been changed to SHAIK QANITA W/o SHAIK MAQBOOL AHMED (New name). Here after my name is known as SHAIK QANITA W/o SHAIK MAQBOOL AHMED.
AP GAZEET NO 133 IN G 399

సాగర్ గేట్లు ఎత్తేందుకు మరోసారి రంగం సిద్ధం

589.10 అడుగుల వద్ద జలాశయం నీటిమట్టం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జునసాగర్ జలాశయంకు మళ్లీ వరద ప్రవాహం పెరిగింది. శ్రీశైలం నుంచి 1,03,094 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తుండగా ఇందులో సాగర్‌కు 65,876 క్యూసెక్కుల నీరు వస్తోంది. సాగర్ జలాశయం నుంచి దిగువకు 44,141 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 589.10 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 309.3558 టీఎంసీల నీరు నిల్వ ఉంది. సాగర్ నుంచి పులిచింతలకు 34,190 క్యూసెక్కుల నీరువస్తోంది. సాగర్‌కు మళ్లీ వరద పెరుగుతుండటంతో మరోసారి గేట్లు ఎత్తి నీటి విడుదలకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు.

CHANGE OF NAME

I, SYED PARVEEN W/o. SYED FEROZ (old name) residing at D.No.75-6-40/2, FOF-3, Abdul Wahed Towers, Masjid Street,Bhavanipuram, Vijayawada, NTR District, Andhra Pradesh-520012. My Name has been changed to SYED FARHEEN W/o. SYED FEROZ (New name). Here after my name is known as SYED FARHEEN W/o. SYED FEROZ .

IN THE COURT OF THE HON'BLE II SENIOR CIVIL JUDGE; CITY CIVIL COURT:: AT:: HYDERABAD.
O.S.No. 556 OF 2022

BETWEEN:-
SRI N.SRI RAMA CHANDRA MURTHY ...PLAINTIFF
AND
N.SATYANARAYANA MURTHY and others ...DEFENDANTS

To:
N. SRINIVAS S/o.not known to plaintiff Aged: Major, Occ:Nil. R/o. Kanumolu Village, Bapulapadi Mandal, Krishna District.TS.
(Defendant No.8).

NOTICE

PLEASE TAKE NOTICE that the above said Plaintiff has filed the suit for Partition and Separate Possession against you i.e. Defendant No.8 and this Hon'ble court has order for service of notice to you. The above case is posted for your appearance on 28-08-2025 at 10-30 AM either in person or through an Advocate, failing which the matter will be decided exparte.

// BY ORDER OF THE COURT //
BOLLAM KRUPANANDAM
ADVOCATE,
HIGH COURT OF TELANGANA
HYDERABAD.
Cell No:9603720083

మొదటిపేజీ తరువాయి

ఇసుక లారీలు, ట్రాక్టర్ల కారణంగా దెబ్బతిన్న రోడ్డు

జోరుగా ఇసుక అక్రమ రవాణా

కొంతమంది స్థానిక నాయకుల అవసరాల కోసం ట్రాక్టర్ల ద్వారా మునేటి నుండి ఇసుకను తరలిస్తున్నారు. అక్రమార్కులు రాత్రి సమయాల్లో పొక్లయిన్లను ఉపయోగించి తవ్వుతున్నారు. మునేటిలోకి ప్రత్యేకంగా బాట ఏర్పాటు చేసుకొని నేరుగా లారీల్లో ఇసుకను లోడింగ్ చేస్తున్నారు. లారీలు వెళ్లడానికి వీలు లేని ప్రదేశాల్లో ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ చేసి తర్వాత లారీలకు ఎత్తుతున్నారు. అనంతరం హైదరాబాద్, ఖమ్మంతో పాటు తెలంగాణలోని ఇతర ప్రాంతాలకు అక్రమంగా రవాణా చేస్తున్నారు. ప్రధానమైన రోడ్లపై కాకుండా మారుమూల గ్రామాల మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. ప్రస్తుతం ఇసుక రవాణాపై ఎటువంటి తనిఖీలు లేకపోవడంతో ఇసుక మాఫియా రెచ్చిపోతోంది. గతంలో మాదిరి ప్రధాన రహదారిపై చెక్‌పోస్టులు పనిచేయడం లేదు. ఎలాంటి ఆటంకాలు లేకపోవడంతో ఇసుక అక్రమ రవాణా ద్వారా కాసులు వర్షం కురుస్తోంది. రెండు రోజుల క్రితం నందిగామ మండలం కంచల వద్ద మునేటి నుండి ఇసుక అక్రమ తరలిస్తుండగా, నందిగామ పోలీసులు పట్టుకున్నారు. అంతకుముందు చిలకలు వద్ద పోలీసులు ఇసుక లారీని పట్టుకున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోందని విమర్శలు వస్తున్నాయి.

దెబ్బతింటున్న రోడ్లు

ఇసుక అక్రమ రవాణా లారీలు తిరగడం వల్ల నందిగామ నియోజవర్గంలో పలు రహదారులు దెబ్బతింటున్నాయి. రామన్నపేట రహదారి పూర్తిగా ధ్వంసమైంది. రహదారులపై గుంటలు ఏర్పడి పాదచారుల సైతం నడవడానికి ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే ఇసుక రవాణా నిలుపుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి

చేశారు. విజయవాడలో జరిగిన ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయవ్యవస్థను, పార్లమెంటరీ వ్యవస్థను, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు ఉమ్మడిగా ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్‌ను నియమించే వ్యవస్థనే కేంద్రం దెబ్బతీసిందన్నారు. ఇప్పుడు వరకు ఎన్నికల్లో ఓట్లు కొనుగోలు చేయడం, అక్రమాలకు పాల్పడటం చూశామని, ఇప్పుడు ఎన్నికల్లో ఏకంగా ఓట్లు లేకుండానే చేయడం, అదీ కూడా ఉన్నత స్థాయిలోనే వ్యవస్థీకృతమైన పద్ధతిలో ఎన్నికల కమిషన్ చేస్తోందని విమర్శించారు. బీహారులో 65 లక్షల మంది ఓటర్లను ఐదు నెలల్లో ఓటర్ల జాబితా నుండి తొలగించారని, ఇది బీహారుకు మాత్రమే పరిమితం కాదని, ఆంధ్రప్రదేశ్ మొదలుకొని దేశం అంతా రాబోయేది ఇదేనని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ఫాసిజం లక్షణాలకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునేందుకు పోరాటాలు చేయాలన్నారు. గత ఏడాదే బీహార్‌లో పార్లమెంట్ ఎన్నికలు జరిగాయని, ఈ కొద్దికాలంలోనే మళ్లీ అక్కడ ఎస్‌ఐఆర్ చేయాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, భారత్ బచావో నాయకులు భాస్కరరావు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి శ్రీనివాస్, నగర ప్రముఖులు చుక్కపల్లి తిరుమలరావు, టాక్స్‌పేయర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎంవి ఆంజనేయులు మాట్లాడారు. సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు అంద్ర మల్యాద్రి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.సిహెచ్ శ్రీనివాస్, వెస్ట్, సెంట్రల్, ఈస్ట్ సిటీల కార్యదర్శులు బోయి సత్యబాబు, బి.రమణరావు, పి.కృష్ణ, నాయకులు సూర్యనారాయణ, కె.దుర్గారావు, టి ప్రవీణ్, ఎస్.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో జరిగిన ధర్నాలో సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలు తప్పుల తడకగా ఉన్నాయన్నారు. కేంద్రం చేతిలో ఎలక్షన్ కమిషన్ కీలుబొమ్మగా మారిపోయిందని ఆందోళన వ్యక్తంచేశారు. కేంద్రం తాజాగా ఎస్‌ఐఆర్ పేరుతో ఓటర్ల హక్కును హరించే విధంగా పావులు కదుపుతోందన్నారు. ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు సంఘటితంగా పోరాడి దీనిని అడ్డుకోవాలన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ, వివిధ ప్రజా, కార్మిక సంఘాల నాయకులు బూర సుబ్రహ్మణ్యం, చిరువోలు జయరావు, వాకా రామచంద్రరావు, కెవి.గోపాలరావు, శీరంశెట్టి దుర్గా ప్రసన్నడు, ఎండీ.యూనస్, ఎం.ఎ.బెనెర్జ్, ఎ.ధర్మపూరి, ఈడే రామారావు తదితరులు పాల్గొన్నారు.

AFFIDAVIT FOR A LOST OF LINK DOCUMENT NO.'s 2069/ 1993 AND 2070/1993.

I, **ANKEM CHINNA PANGIDAYYA, S/o VENKAIAH (late)**, presently residing at Door No. 3-112, **GOLLANAPALLI,** Gannavaram mandal, Krishna District, A.P. India do hereby Solemnly affirm as follows: Aadhar Card No.5038 7578 0052.

I purchased a land from my brother Ankem Krishna Rao, admeasuring Ac.0.17cents site, through a registered Sale deed no.945/2001 and an extent of Ac 0.34cents through a registered Sale deed No. 944/2001, in R.S.No. 180/2 of Gollanapalli village, and I am in the possession of said land from the date onwards. At the time of Registration, my brother handover the Original Link Documents bearing No. 2069/1993 and 2070/1993. I went to Peda Avutapalli to talk to the Buyers about the selling of the said land and took the said Original Link Documents No.'s 2069/1993 and 2070/1993 and they has been lost by me, on 28.6.2025 while I am travelling from Peda Avutapalli to Atkur Centre on bike and inspite of my best efforts I am unable to trace it and it is lost beyond recovery. I am giving this Affidavit for lodge the case in Atkur P.S for the enquiry of missing Original Link Documents NO 2069/1993 and 2070/1993.

అంకెం చిన పంగిదయ్య, **Deponent**.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
శనివారం 9 ఆగస్టు 2025

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-పామర్రు : నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష మేరకు పలు అభివద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చేయడం అదష్టంగా భావిస్తున్నానని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. శుక్రవారం పామర్రులో అగ్నిమాపక కేంద్ర కార్యాలయానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 లక్షల రూపాయల నిధులతో కార్యాలయ నిర్మాణం జరగనున్నదని అన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని జుజ్జ వరం గ్రామంలో 25 లక్షల రూపాయల వ్యయంతో ఓఎన్జిసి రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్ మార్కెట్ యార్డ్ చైర్మన్ జన్ను శోభన్ బాబు, పంచాయతీ సభ్యుడు మంతెన రామాంజ నేయులు, నిడుమోలు లాకులు కమిటీ అధ్యక్షుడు వీరంకి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలు పాటించాలి : సిఐ

ప్రజాశక్తి-గన్నవరం : డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ట్రాఫిక్ సిఐ పెద్దిరాజు చెప్పారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రోడ్డుమీద వాహనంపై వెళ్లేటప్పుడు ఎదురుగా వెళ్లే వాహనాన్ని ఓవర్ టేక చేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. వాహనాలు రోడ్డుమీద ఆగినప్పుడు 30 సెకన్లు కూడా ఆగలేక పోతున్నారనీ, అడ్డదిడ్డంగా పోనిచ్చి ప్రమాదాలకు గురవుతున్నారని చెప్పారు. యాక్సిడెంట్ అయితే హాస్పిటల్ లో గంటలు, రోజులు, వారాలు, నెలలు, అవసరమైతే సంవత్సరాలు కూడా కోలుకోలేని పరిస్థితి ఉంటుందన్నారు. అందువల్ల సరైన వేగం, సరైన దిశలో ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ. .హెల్మెట్ వాడుతూ..సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని కోరారు.

పి4 సర్వే వేగవంతం చేయాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-నందివాడ : పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టిన పీ4 సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపీడీవో పి.మల్లేశ్వరి గ్రామ/ వార్డు సచివాలయాల సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడం, జీవన ప్రమాణాల్లో అట్టడుగు స్థాయిలో వున్న 20 శాతం మందిని గుర్తించి పేదరికాన్ని దూరం చేయడం ఈ పథకం లక్ష్యమని తెలిపారు. ఇందుకు అనుగుణంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటా సర్వే జరపాలని, ఈ సర్వే కారణంగా ప్రభుత్వ పథకాల అమలుపై ఎటువంటి ప్రభావం ఉండదని స్పష్టం చేశారు. సమావేశంలో వార్డు/ గ్రామ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం కోసూరుకు చెందిన డొక్కు ప్రసాద్‌కు సిఎం సహాయ నిధి చెక్కును 91 వేల రూపాయలను పామర్రు ఎంఎల్ఎ వర్ల కుమార్ రాజా శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ కోసూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుల ద్వారా ప్రసాద్ వైసీపీ కార్యకర్త అని తెలిసినా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఎంఎల్ఎ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామ లింగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు దేవినేని రమేష్, నాయకులు మేక విజయబాబు, పరుచూరి అనిల్ కుమార్, పంచాయతీ ఉపసర్పంచ్ చిందారామకష్ణ రాజు పాల్గొన్నారు..**ప్రజాశక్తి-కంకిపాడు** : పెనమలూరు మండలంలో వివిధ గ్రామాలకు చెందిన 18 మందికి సుమారు 11లక్షల36 వేల రూపాయల సిఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే బోడే ప్రసాద్ శుక్రవారం పోరంకిలోని తన కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సర కాలంలో 6 కోట్ల 43 లక్షలు రూపాయల మేర పేదవారికి సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొవ్వ మండలంలో చెక్కు అందిస్తున్న ఎంఎల్ఎ వర్ల

కంకిపాడు మండలంలో చెక్కు అందిస్తున్న ఎంఎల్ఎ

పురిటిగడ్డలో 'సుపరిపాలనలో తొలి అడుగు'

ఏడాది పాలనపై కరపత్రాలు అందిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం మండల పరిధిలోని పురిటి గడ్డ 47 48వ బూత్ వీవర్స్ కాలనీ లో శుక్రవారం నిర్వహిం చారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాల, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. పవర్ లూమ్ మగ్గాలు ఉన్న చేనేత కార్మికులకు నెలకి 500 యూనిట్లు కరెంటు ఉచితంగా కూటమి ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల. రాంబాబు, కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు , క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల. శివ, ఎంపీటీసీ సభ్యురాలు రాజుల పాటి. అంకమ్మ, గ్రామ టిడిపి అధ్యక్షుడు కైతే పల్లి. శ్రీను బాబు పాల్గొన్నారు.

కనపర్తిపై అసత్య ఆరోపణలు తగదు

ప్రజాశక్తి-మోపిదేవి : అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావుపై మోపిదేవిలో కొందరు చేసిన అసంబద్ధ వ్యాఖ్యలను మండల తెలుగుదేశం పార్టీ ఖండించింది. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు నడకుదిటి జనార్దన రావు, రావి నాగేశ్వరరావు, రావి రత్నగిరి, చందన రంగారావులు మాట్లాడుతూ మండలంలోని పిఎసిఎస్ లు సాగునీటి సంఘాల ప్రతినిధుల ఎంపిక విషయంలో మండల తెలుగుదేశం పార్టీ ఇచ్చిన జాబితానే కనపర్తి శ్రీనివాస రావు రాష్ట్ర పార్టీకి పంపి ఆమోదం తీసుకున్నారని ఆయన వ్యక్తిగతంగా ఎవరికి అనుకూలంగా పనిచేయలేదని అన్నారు. కొక్కిలిగడ్డ సొసైటీ విషయంలో మోపిదేవి జెడ్పిటిసి మెడ బలిమి మల్లికార్జున రావు అసంతప్తిగా ఉన్నమాట వాస్తవమేనని అయితే సొసైటీ అధ్యక్షుడి ఎంపిక విషయంలో మండల పార్టీ సూచించిన పేరుని ఆయన వివిధ వర్గాల ద్వారా పరిశీలన జరిపి ఆమోదించారని అన్నారు. అయితే కొందరు జడ్పిటిసి మెడ బలిమి మల్లికార్జున రావును తమ స్వార్థ ప్రయోజనాల కోసం రెచ్చగొట్టి లేనిపోని అలజడి సష్టించారని తెలిపారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : అవనిగడ్డ నియోజకవర్గంలో టిడిపి అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతున్నకనపర్తి శ్రీనివాసరావుపై కొందరు వ్యక్తిగత స్వార్థంతో ఆరోపణలు చేయడం తగదని దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు అభ్యంతరం వ్యక్తం చేశారు. శుక్రవారం అవనిగడ్డలో నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మోపిదేవి మండలంలోని కొక్కిలిగడ్డ సొసైటీ విషయంలో ఏర్పడిన ప్రతిష్టంబర విషయమై పార్టీకి సంబంధం లేని వారు అనవసరపు రాద్ధాంతం సష్టించేందుకు ప్రయత్నిస్తూ పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు పై అనవసరపు ఆరోపణలు చేయడంపై వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పర్చూ రి దుర్గాప్రసాద్, కర్ర సుధాకర్, ఘంటసాల రాజమో హన్రావు, బండే రాఘవ ,అడపా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మోపిదేవి, అవనిగడ్డలో మాట్లాడుతున్న నాయకులు

నలుగురు పేకాటరాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు పోలీసులకు అందిన సమాచారం మేరకు మండల లోని కురాడ లాకు దిగువున కొబ్బరి తోటలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఎస్ఐ ఎన్ వివి సత్యనారాయణ, సిబ్బంది దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 15 వేల రూపాయలు నగదు, రెండు వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

దాడి కేసులో ఆరుగురు అరెస్టు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కౌతవరం చెక్‌పోస్ట్ వద్ద ఉన్న సొసైటీ పెట్రోల్ బంక్‌లో వ్యక్తిపై జరిగిన దాడిలో ఆరుగురిపై గుడ్లవల్లేరు పోలీసులు శుక్రవారం రాత్రి కేసు నమోదు చేశారు. ఎస్.ఐ ఎన్.వి.వి.సత్యనారాయణ చెప్పిన వివరాల మేరకు గురువారం సాయంత్రం బంక్‌లో పని చేస్తున్న మేనేజర్ పెద్ది వీరాంజనేయులు, రాముపై బొంతు శ్రీనివాసరరావు, సాయి, మరొక నలుగురు అకారణంగా దాడి చేశారు. అంతేగాక బంక్‌లో కుర్చీలు, ఇతర సామాగ్రిని ధ్వంసం చేశారు. గాయాల పాలైన వీరాంజనేయులు, రాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీనివాసరరావు, సాయి, మరొక నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ సత్యనారాయణ తెలిపారు.

వీధికుక్కలు పట్టివేత

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు, వీరవల్లి గ్రామంలో వీధి కుక్కలను పట్టి వేస్తున్నారు. గత కొన్ని రోజులుగా వీధి కుక్కలతో జనం ఇబ్బందులు పడు తున్నారు. రోడ్డుపై నడ వాలంటే ప్రాణాలు అరచేతిలో పట్టుకొని వెళ్లాల్సిన రహదారిపై వీధి కుక్కలు గుంపులుగా ఉండి రోడ్డు పై వేళ్లే వారి మీద దాడి చేస్తున్నాయి. రాత్రి సమయంలో ట్యూషన్ ముగించుకుని ఇంటికి వెళ్లే పిల్లలు , బైక్ పై వెళ్లే వాహనదారులు ఎగబడి దాడి చేస్తున్నాయి. ఈ సమస్యను సర్పంచ్ పిల్లా అనిత రామరావు దష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన సర్పంచ్ పంచాయతీ సిబ్బంది చేత గ్రామంలోని అన్ని ప్రదేశాల్లో జల్లెడ పట్టి వీధి కుక్కలు పట్టుకుని వ్యాన్ లో వేరే ప్రాంతానికి తీసుకుని వదిలిపెట్టారు.

శ్మశాన వాటిక ఆక్రమణ సిగ్గుచేటు

ప్రజాశక్తి-అవనిగడ్డ : పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం పాములపర్రులో దళితుల స్మశాన వాటికను ఆక్రమించడం సిగ్గుచేటు అని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు తోవా గోవర్ధన్ మండిపడ్డారు. శుక్రవారం అవనిగడ్డలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్మశాన వాటికను ఆక్వా చెరువులకు వెళ్లే రోడ్డు కోసం బలవంతంగా తీసుకోవడం అడ్డుకున్న వారిపై దాడి చేయడం అమానుషం అన్నారు. దళితుల శ్మశాన వాటిక బలవంతంగా లాక్కునే వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఆంధ్ర రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సమాధానం చెప్పాలని, దీనిపై వెంటనే స్పందించి దళితుల శ్మశాన వాటికను ఆక్రమించకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

బ్యూటీపార్లర్ ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం స్థానిక జవ్వార పేటలో శుక్రవారం ఎస్ ఎస్ బ్యూటీ పార్లర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యూటిషన్ వేముల దుర్గ మాట్లాడుతూ తమ బ్యూటీ పార్లర్‌లో తక్కువ ధరకే ప్యాకేజ్ సదుపాయం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చల్ల వాణి, మల్లెల శ్రీ లక్ష్మి, కొంచెపు అనురాధ, వాసా హేమలత పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక మందపాడులోని నైట్ షెల్టర్ ఆశ్రమంలో చింత పుల్లయ్య వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వద్ధులకు, పేదలకు పుల్లయ్య కుటుంబ సభ్యులు, మాచర్ల రామకృష్ణ బృందం భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లంకా రాంబాబు, గాదె చరణ్, మహమ్మద్ హుస్సేన్, అయ్యప్ప, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

మంచి నీరందించాలి : సత్యబాబు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : 11 ఎంజిడి, 5 ఎంజిడి వాటర్ ప్లాంట్ల నుండి మంచినీటి సరఫరాలో తలెత్తిన సమస్యలపై పశ్చిమ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల ప్రజలు మంచినీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు తెలిపారు. తాగునీటి సరఫరా సమస్యపై ఇటీవల సర్కిల్ వన్ ఈఈ శ్రీనివాస్ ను కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ క్రమంలో శుక్రవారం 49,50 వ డివిజన్లో మంచినీటి సమస్యపై పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత వారం రోజుల నుండి మంచినీటి కొరతతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలు తమ దష్టికి తీసుకువచ్చినట్లు వెల్లడించారు . పెరుగుతున్న ఎండలు ఒకవైపు మంచినీటి కొరత మరోవైపు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. మున్సిపల్ కమిషనర్ మంచినీటి కొరత తో ప్రజలు పడుతున్న ఇబ్బందుల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో సిపిఎం పార్టీ నాయకులు ఎస్ కే సలీం, ఎన్ గురప్ప పాల్గొన్నారు.

రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణ మున్సిపాలిటీలోని 9వ వార్డులో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించబడుతున్న సీసీ రోడ్‌కు శుక్రవారం స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ శంకుస్థాపన చేశారు. గత 10 ఏళ్లుగా స్థానిక ప్రజలు కోరుతున్న ఈ రోడ్, ప్రజల అవసరాన్ని గుర్తించి నిర్మాణానికి నాంది పలకడం ప్రభుత్వం పట్టుదలకు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమం అనంతరం ఎంఎల్‌ఏ రాజగోపాల్ వార్డు ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రోడ్ నిర్మాణం ప్రారంభమైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వాట్సప్ పాలన, పింఛన్ల పంపిణీ, విద్యా రంగంలో మార్పులు వంటి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో వాస్తవమైన మార్పులు తెచ్చినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ శ్రీ పేరం సైదేశ్వరరావు, ఇతర కౌన్సిలర్లు, మున్సిపల్ ఉద్యోగులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య.

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలో కోదాడ రోడ్‌లోని కోర్టు ఎదురుగా తెలంగాణకు చెందిన రాజేందర్‌రెడ్డి (32) గురువారం రాత్రి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మతుడిది తెలంగాణ రాష్ట్రం మహబూబ్ నగర్ జిల్లా కొత్తకోటపాలెం గ్రామం సంవత్సరం క్రితం మండలంలోని గంట్రాయి గ్రామానికి చెందిన మహిళను వివాహం చేసుకున్నాడు. తరచూ కుటుంబ కలహాలు భార్య పై అనుమానంతో ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మతదేహాన్ని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

సాగర్ జలాలతో చెరువులను నింపాలి

ప్రజాశక్తి-మైలవరం: వృధాగా పోతున్న సాగర్ జలాలను మూడవ జోన్ పరిధిలోని మైలవరం మేనేజర్ కు విడుదల చేయాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో మాట్లాడుతూ సాగర్ జలాలను విడుదల చేయడం వలన నియోజకవర్గంలో పలు చెరువులను నింపవచ్చని తద్వారా రైతులు వేసిన పంటలకు నీటి ఎద్దడి ఉండదన్నారు. సరైన వర్షాలు లేక చెరువులు నిండక రైతుల వేసిన పంటలు ప్రారంభంలోనే ఎండిపోయే పరిస్థితి నెలకొంది అన్నారు. సాగర్ జలాలు విడుదల చేసి రైతును ఆదుకోవాలని, వధాగా పోతున్న సాగర్ జలాల విషయంలో స్థానిక శాసనసభ్యులు వసంత కష్ణ ప్రసాద్ దష్టి సారించి చెరువులును నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు వజ్రాల ధనలక్ష్మి, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు రావుల సుబ్బారావు, వజ్రాల వెంకటరెడ్డి, చిలుకూరు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుల్లా ఖాళీ స్థలాలు

మురికి కూపాలుగా మారడంతో దోమలు విజృంభణ

ప్రజాశక్తి-మైలవరం: మేజర్ పంచాయతీ అయిన మైలవరం గ్రామపంచాయతీలో ఖాళీ నివేశన స్థలాలు చెత్త డంపింగ్ యార్డులుగా మారుతున్నాయి. కాస్తంత ఖాళీ స్థలం కనిపిస్తే చాలు పరిసర ప్రాంత వాసులు ఇళ్లల్లోని చెత్తను, పాల్దిన్ కవర్లలో తీసుకొచ్చి ఖాళీ స్థలాల్లో పారేస్తున్నారు. దీనికి తోడు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు ఖాళీ స్థలాల్లోకి చేరుతుంది. దీంతో పరిసర ప్రాంతాలు అధ్వానంగా తయారై దోమలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. పిచ్చి చెట్లు అడవులను తలపించేవిధంగా పెరగటంతో విష సర్పాలు సంచరిస్తూ ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది కాళీ ప్లాట్లలో పశువుల పేడను కుప్పలుగా వేయటంతో వర్షాకాలంలో నీరు చేరి దుర్వాసన రావడంతో ఇళ్లల్లో ఉండలేని పరిస్థితి నెలకొందని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అనేకసార్లు ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం పడవేయడంతో డంపింగ్ యార్డులుగా మారుతున్నాయని అధికారుల దష్టికి తీసుకెళ్లినట్లు పలువురు పేర్కొన్నారు. రాత్రిళ్ళు చెత్త కోసం పందులు పోట్లాడుకుంటుంటే పరిసర ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని పలువురు అంటున్నారు. చెత్త ఇక్కడ వేయొద్దంటే స్థలం నీదా అంటూ అడిగిన వారిపై దురుసుగా ప్రవర్తిస్తున్నారంటూ చుట్టుపక్కల వారు వాపోతున్నారు. పలువురు ఇచ్చిన ఫిర్యాదుల తర్వాత పంచాయితీ అధికారులు దృష్టి సారించినా ఫలితం కనిపించలేదు.

ఖాళీ స్థలాల యజమానులు ఇతర ప్రాంతాల్లో...

రాజధాని ప్రాంతానికి మైలవరం అతి సమీపంలో ఉండటంతో ఎంతోమంది ముందుచూపుతో ఇళ్ల స్థలాలను గతంలో తక్కువ ధరకు కొనుగోలు చేశారు. ఇటీవల ఇళ్ల స్థలాలకు రెక్కలు రావడంతో విపరీతమైన డిమాండ్ వచ్చింది. పదేళ్ల క్రితం గజం 5 వేలు కూడా లేదని ప్రస్తుతం ఏరియాను బట్టి 20 నుంచి 35 వేల వరకు చేరింది. స్థలాల యజమానులంతా ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసేవాళ్లు , ఇతర రాష్ట్రాలలో ఉంటున్న వారు సంఖ్య అధికంగా ఉంది. దీంతో స్థలాల పరిసర ప్రాంత ప్రజలు మాత్రం అనారోగ్యం బారినపడి ఆసుపత్రి పాలవుతున్నారు.

ఖాళీ స్థల యజమానులకు నోటీసులు ఇవ్వాలి

ఖాళీగా ఉన్న ఇళ్ల స్థలాలను గుర్తించి, ఆ స్థల యజమానులకు నోటీసులు ఇవ్వాలని. పరిశుభ్రంగా ఉంచమని ఆ స్థల యజమానులకు పంచాయతీ అధికారులు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. పెద్దపెద్ద గుంటలుగా ఉన్న కాళీ ప్లాట్ లలో మేరువ తోలాలని చుట్టూ ఫెన్సింగ్ వేయాలని స్థానికులు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి రఫీని వివరణ కోరగా ఖాళీ స్థలాల యజమానులను గుర్తించి ఫోన్లు చేసి శుభ్రపరచాలని తెలియపరుస్తున్నాము. కొన్నిచోట్ల ఖాళీ ప్లాట్లు నలుగురైదుగురు చేతులు మారడంతో ఆ ప్లాట్ యజమాని అడ్రస్సు లభించడం లేదు. స్థానికులు ఎవరైనా ఇబ్బందులు పడుతున్నట్లయితే ఆ ప్లాట్ యజమాని నంబర్ తెలిసినట్లయితే పంచాయతీ వారికి తెలియజేయగలరు.

ఉండలేని పరిస్థితి : సముద్రాల సత్యనారాయణ

నివాసాల మధ్య కాలిఫ్లాట్లలో చెత్తాచెదారం పడవేయటంతో వాసనకు ఉండలేకపోతున్నాము. వర్షాకాలంలో విపరీతమైన దోమలు వీటికి తోడు విష సర్పాలు సంచరిస్తుండటంతో భయంగా ఉంది. పిల్లలు రహదారులపై నడవాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో చెప్పలేము. ఆయా స్థలాల యజమానులను గుర్తించి వారి ప్లాట్ ను శుభ్రపరచుకునేలా చేయాలి.

అధికారులు స్పందించాలి : చెరుకు గణేష్‌రెడ్డి

నివాసాల మధ్య అడవులను తలపించే విధంగా చెట్లు పెరగడంతో భయంగా ఉంది. కుక్కలు, పందులు, కోతులు ఖాళీ స్థలాల్లోనే చెత్తాచెదారాన్ని చల్ల చెదురు చేస్తున్నాయి. దుర్వాసన రావడంతో చిన్న పిల్లలకు వ్యాధులు వస్తున్నాయి. అధికారులు స్పందించి నివాసాల మధ్య ఖాళీ స్థలాలలో పేరుకుపోయిన చెత్తా చదరాన్ని తొలగించి, మరల చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలి.

ప్రమీల

అనిల్

వెంకట నర్సిరెడ్డి

మల్లారెడ్డి

వెంకటేశ్వరరావు

పట్టాభి

రఘు ప్రవీణ్

తిరువూరు సొసైటీలకు అధ్యక్షులు ఖరారు!

ప్రజాశక్తి-తిరువూరు: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (సొసైటీలు)కు ప్రభుత్వం నామినేటెడ్ పద్ధతిలో చేపట్టిన పాలకవర్గ నియామకాలు తిరువూరు మండలంలో ఒకటి మినహా మిగిలిన అన్నిటికీ లైన్ క్లీరయింది. మొత్తం మండలంలో 8 సొసైటీలు ఉండగా మల్లెలకు ఎవరనేది అధ్యకుల పేరును పార్టీ అధిష్టానం ప్రకటించలేదు. మహిళా కోటాలో లక్ష్మీపురం సొసైటీకి తొలిసారిగా రామన్నపాలెం గ్రామానికి చెందిన నెక్కడపు ప్రమీల, ముష్టికుంట్ల సొసైటీకి గద్దె అనిల్, మున కుళ్ళ సొసైటీకి వెదురు వెంకట నర్సిరెడ్డి, టేకుల పల్లి సొసైటీకి శీలం మల్లారెడ్డి, చింతలపాడు సొసైటీకి బిసి సామాజిక వర్గానికి చెందిన చెరుకు వెంకటేశ్వరరావు, రాజుగూడెం (వావిలాల) సొసై టీకి చేకూరి పట్టాభి, నడిమి తిరువూరు సొసైటీకి కంచి రఘు ప్రవీణ్ పేర్లు దాదాపు ఖరారయ్యాయి. సోమవారం అధికారికంగా వీళ్ల పేర్లను ప్రభుత్వం ప్రకటించనుందని అధ్యక్షులుగా ఖరారు అయిన వారిలో కొంతమంది తెలిపారు. అయితే ఈ నామినేటెడ్ పద్ధతిలో ఆరు నెలలు మాత్రమే అధ్యక్షులుగా వీళ్ల కొనసాగనున్నారు. ఆతర్వాత వీళ్లనే కొనసాగించ వచ్చు, లేదంటే కొంతమందిని మార్చి వారి స్తానంలో మరొకర్ని ప్రభుత్వం నామినేట్ చేయవచ్చు. మల్లెల సొసైటీకి మొదట మాజీ ఎంపీటీసీ గడిపర్తి హనుమంతరావు పేరును అధిష్టానంకు పంపారు. మండలంలో ఉన్న 8 సొసైటీలలో ఒకటి ఓసి మహిళలకు, ఒకటి బీసికి, మరొకటి ఎస్సి సామా జిక వర్గానికి ఇవ్వాలని నిర్ణయించిన పార్టీ అధిష్టానం మేరకు మునకుళ్ళ సొసైటీ ఎస్సికి చెందిన దెబ్బకు వెంకటేశ్వరరావు పేరును పంపారు. అయితే వెంకటేశ్వరరావు టీడీపీ మండల అధ్యక్షులుగా నియమితులవడంతో ఈయనకు ముందు పార్టీ మండల అధ్యక్షులుగా పనిచేసిన వెదురు వెంకట నర్సిరెడ్డికి సొసైటీ అధ్యక్షులుగా నియమితులయ్యారు. దీనితో మల్లెల సొసైటీ ఎస్సీ సామాజిక వర్గానికి ఇవ్వాల్సి రావడంతో మొదట అనుకున్న గడిపర్తి హనుమతురావు స్థానంలో అగ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొద్దుకోళ్ళ ప్రేమరాజుకు ఇవ్వాలనే ఆలోచనలో పార్టీ అధిష్టానం ఉన్నట్లు తెలిసింది.

ముగిసిన తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: తల్లిపాల విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కోలా విజయశేఖర్ అన్నారు. లయిన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ మెడికా, పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల ముగింపును పురస్కరించుకొని శుక్రవారం సదస్సును ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోలా విజయశేఖర్ మాట్లాడుతూ పసిబిడ్డలకు సష్టిలో తల్లిపాలు కన్నా అమతం మరోకటి లేదన్నారు. తల్లిపాల గురించి ప్రచారం చేయాల్సి రావటం బాధాకరమన్నారు. దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని తమ చుట్టూ ఉన్న సమాజాన్ని జాగతం చేయాలన్నారు. ముఖ్యంగా మహిళలు దీనిపై అపోహాలు వీడాలన్నారు. తల్లిపాలు బిడ్డలకు ఇవ్వటం వలన వారికి సైతం మేలు జరుగుతుందని వివరించారు. లయిన్స్ ప్రముఖులు దామర్ల శ్రీశాంతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అధ్యక్షులు పీ హరిప్రసాద్, కార్యదర్శి పీ లక్ష్మీశ్రీనివాస్, కోశాధికారి గుర్రం లక్ష్మీనారాయణ లయిన్స్ ప్రముఖులు దేవతి నాగేశ్వరరావు తదితరులు నిర్వహించారు.

‘దీర్ఘాయుష్మాన్’ యాప్ ప్రారంభం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమక్షంలో ‘దీర్ఘాయుష్మాన్’ యాప్‌ను అధికారికంగా ప్రారంభించినట్లు సంస్థ వ్యవస్థాపకుడు మద్దినేని రవిచంద్ర ప్రకటించారు. ప్రతీ ఇంటికీ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ యాప్‌ను రూపొందించినట్లు ఆయన తెలిపారు. వైద్యం అత్యంత ఖరీదైన ఈ రోజుల్లో, సామాన్య మరియు మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్యసేవలు అందించాలనే సంకల్పంతో దీర్ఘాయుష్మాన్‌ను ప్రారంభించామని రవి మద్దినేని వివరించారు. ప్రస్తుతం ఈ యాప్ ద్వారా విజయవాడ మరియు గుంటూరు నగరాల్లో అత్యవసర వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఈ యాప్ ద్వారా వినియోగదారులు బైక్ అంబులెన్స్ వంటి అత్యవసర వైద్య సేవలను బుక్ చేసుకోవడంతో పాటు, వైద్య విభాగానికి సంబంధించిన అనేక ఇతర సేవలను నేరుగా ఇంటికే పొందే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవిచంద్ర మద్దినేని మాట్లాడుతూ భారతదేశంలో వైద్య సేవల రూపాన్ని మార్చడం మా లక్ష్యం. ఆసుపత్రి నుంచి బయటకు వచ్చిన తర్వాత రోగి ఆరోగ్యాన్ని కాపాడేందుకు దీర్ఘాయుష్మాన్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది. ఆధునిక వైద్య సాంకేతికతను కరుణతో కలిపి, ఇంటి వద్ద, సమాజంలో, ఎక్కడ అవసరమైతే అక్కడ వైద్య సేవలను అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాం. అమరావతిలో మా మెడికల్ యూనిట్ ప్రారంభం ఈ లక్ష్యానికి తొలి అడుగు మాత్రమే అన్నారు. వృద్ధులు గౌరవంతో జీవించేందుకు సహాయం చేయడం, శస్త్రచికిత్స అనంతర పునరావాసానికి మద్దతు ఇవ్వడం, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల నిర్వహణ, అలాగే వినూత్నమైన బైక్ అంబులెన్స్ ద్వారా అత్యవసర సహాయం అందించడం దీర్ఘాయుష్మాన్ సేవల్లో భాగమని ఆయన వివరించారు.

ఖాళీ స్థలాలు... వ్యాధులకు నిలయాలు

ప్రజాశక్తి-గన్నవరం : ఖాళీ స్థలాలు.. వ్యాధులకు నిలయాలుగా మారుతున్నాయి. ఖాళీ స్థలాల్లో నిలిచి ఉంటున్న మురుగు.. పెరుగుతున్న పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలతో స్థానిక ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వ్యాధుల భయం, వర్షాకాలంలో సమస్య మరింత పెరిగే ఆస్కారం ఉండటంతో ప్రజల్లో ఆందోళన రెట్టింపవు తోంది. అధికారులు స్పందించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గన్నవరం ప్రధాన గ్రామంలోని నివాసాల నడుమ కొందరు స్థల యజమానులు స్థలాలు కొనుగోలు చేసి అభివద్ధి చేయకుండా వదిలేశారు. దీనికి తోడు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇబ్బడిముబ్బడిగా వెంచర్లు ఏర్పాటు చేశారు. దీంతో మండల కేంద్రమైన గన్నవరం సహా అనేక గ్రామాల్లో ఎక్కడ చూసినా ఖాళీస్థలాలు కనిపిస్తున్నాయి. ప్రధానంగా ఖాళీస్థ లాలతో సమస్య తీవ్రంగా ఉంది. ఇళ్లు, వ్యాపార సముదాయాలు, ఆస్పత్రులు, ఫంక్షన్ హాళ్ల సమీపాల్లో స్థలాలు ఖాళీగా ఉన్నాయి. వాటిలో వర్షంనీరు నిలిచిపోయి మురుగు కుంటలను తలపిస్తున్నాయి. మురుగునీటి నుంచి దుర్గంధం వెలువడుతోంది. అంతేకాకుండా పిచ్చి మొక్కలు, ముళ్లపొదలు పెరిగిపోవడంతో ఆ స్థలాల్లో ఏం దాగి ఉన్నాయో కూడా అర్థం కాని దుస్థితి. రాత్రిళ్లు విష కీటకాలు, పాములు రోడ్లపైకి వచ్చి యథేచ్ఛగా సంచరిస్తుండటంతో 'ప్రాణాలు అరిచేత పట్టుకుని రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొందని నివాసులు ఆందోళన చెం దుతున్నారు. ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటూ జీవనం సాగించాల్సి వస్తోందని వాపోతున్నారు. అసలే వ్యాధుల సీజన్ పైగా వర్షాకాలం కావడంతో ఖాళీస్థలాల్లో మురుగు, ముళ్లపొదల సమస్య రోజురోజుకీ పెరిగిపోతుంది. మురుగునీటిని ఆవాసంగా చేసుకుని దోమలు విజంభిస్తున్నాయి. ఖాళీస్థలాల్లో మురుగు, పొదలు పెరిగిపోయి ప్రమాదకరంగా పరిస రాలు దోమలు మారుతున్నాయి. రాత్రిళ్ళు జనంపై విచక్షణారహితంగా దాడి చేస్తుండటంతో స్థానికులకు కంటి మీద కునుకు కరువైంది. దోమల ద్వారా విష జ్వరాలు, ఇతర సీజన్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. వ్యాధులు విజంభించే కాలం కావడంతో జనాల్లో భయం రెట్టింపయ్యింది. ఇంత వరకూ ఖాళీస్థలాల వల్ల నెలకొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా కార్యాచ రణ రూపొందించలేదు. స్థల యజమానుల ద్వారా ఖాళీస్థ లాల్లో మురుగు, చెట్లు, పొదల తొలగింపు చర్య లకు ఉపక్రమించడం లేదు. స్థల యజమానులకు నోటీసులు ఇచ్చి తద్వారా స్థలాలను మెరక చేయిస్తే సమస్య పరిష్కారమవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవు తోంది. ప్రజారోగ్య శాఖ సహకారంతో పంచాయితీ అధికారులు ఖాళీ స్థలాల్లో మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందంటున్నారు.

ప్రజారోగ్యం ప్రమాదంలో పడే ప్రమాదం
మిరప నాగేశ్వరరావు

మండలంలో ఖాళీ స్థలాల సమస్య ఎక్కువగా ఉంది. స్థలాల్లో మురుగు నిలిచిపోయి ఉంటుంది.. అసలే వర్షాకాలం అధికారులు అప్రమ త్తంగా ఉండాలి. ప్రజారోగ్యానికి ప్రమా దం తలెత్తకుండా చర్యలు చేపట్టాలి. గ్రామాల్లో ఖాళీగా ఉన్న స్థలాల ద్వారా సమస్య ఏర్పడ కుండా అధికారులు చూడాలి.

ఖాళీ స్థలాల్లో పేరుకుపోతున్న చెత్త కుప్పలు.. శివాజీ,

ఖాళీ స్థలాల్లో చెత్త కుప్పలు పెరిగిపో తున్నాయి. పాములు సంచరిస్తున్నాయి. దోమలకు నిలయంగా మారి పోయింది. చీకటి పడితే దోమల దాడి భరించలేకపోతున్నాం. వ్యాధులు వచ్చిన తర్వాత స్పంది ంచినా ప్రయోజనం ఉండదు.

మురుగు లేకుండా చర్యలు
పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవరావు

పంచాయతీ పరిధిలో మురుగు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. అయితే కొన్నిచోట్ల ఖాళీ ప్రదేశాలు ఉన్నాయి. వాటిలో వర్షాలకు నీరు ఆగి మురుగుగా మారుతుంది. సంబంధిత వ్యక్తులకు బాగు చేయాలని చెబుతున్నాం. చాలామంది వ్యక్తులు దూరంగా ఉండటం వల్ల పట్టించుకోని పరిస్థితి ఉంది. అయితే చుట్టుపక్కల వారు ఫిర్యాదు చేస్తే సంబంధిత వ్యక్తిని పిలిపించి ఆ స్థలంలో మురుగుగాకుండా చేయడానికి గట్టి చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే పురుగు సమస్య పరిష్కారం కోసం పంచాయతీ పరిధిలో పక్కా డ్రైనేజీల నిర్మాణం చేయిస్తున్నాం. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సహకారం నిండుగా ఉంది.

వేణుగోపాలరావుకు డాక్టరేట్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : చిట్టి నిధుల చట్టంపై పరిశోధనకు మండలంలోని మామిడికోళ్లకు చెందిన ప్రముఖ న్యాయవాది చిత్తర్వు వేణుగోపా లరావు డాక్టరేట్ పొందారు. ఈ విష యాన్ని ఆయన శుక్రవారం విలేకరులకు తెలిపారు. చట్ట పరమైన సంస్కరణలు, ప్రజాసేవ, భారత న్యాయవ్యవస్థ అభివద్ధికి చేసిన అసాధారణ సేవలకు గుర్తింపుగా తనకు ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ బహూకరించారని చెప్పారు. ప్రత్యేకించి చిట్టి నిధుల చట్టంపై తాను చేసిన లోతైన పరిశోధనకు ఇది గుర్తింపుగా లభించిందన్నారు. ఈ గౌరవాన్ని విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని చారిత్రక టాగోర్ ఆడిటోరియంలో జరిగిన ప్రత్యేక సభలో ప్రదానం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమానికి విద్యా, న్యాయ మరియు రాజకీయ రంగాల ప్రముఖులు హాజరై తనను కొనియాడారని పేర్కొన్నారు.

ఆరోగ్యంపై అవగాహనతో వ్యాధులు దూరం

ప్రజాశక్తి-గన్నవరం : ఆరోగ్య అవగాహన వ్యాధుల నుంచి దూరం కావొచ్చని చినఅవుటపల్లి డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల డైరెక్టర్ జనరల్ డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు అన్నారు. కళాశాలలో జరుగుతున్న మెడికల్ అండ్ హెల్త్ ఎగ్జిబి షన్ ఐదవ రోజు శుక్రవారం రోజు 5 వేల మంది విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధార్థ అకాడమీ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా అకాడమీ ప్రజల్లో ఆరోగ్య అవగాహన లక్ష్యంగా ఎగ్జి బిషన్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ భీమేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత, మహిళలు, మేధావులు, సామాన్య ప్రజల్లో చైతన్యం తేవటం ఈ ఎగ్జిబిషన్ లక్ష్యమన్నారు. సాధారణ ప్రజల నుంచి కూడా విశేష స్పందన లభిస్తుం దన్నారు. ఆరోగ్యంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు మెడికల్ విద్యార్థులు ఎంతో కషి చేస్తున్నారని తెలిపారు. గన్నవరం, విజయవాడ, కృష్ణా జిల్లాల్లో వివిధ కళాశాల నుంచి విద్యార్థులు రావడం వల్ల ఎగ్జిబిషన్‌కు ఆదరణ లభిస్తుం దన్నారు.

బస్సు సర్వీసు నిలిపివేత

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు నుండి ఉల్లిపాలెం వారిధి మీదుగా మచిలీపట్నానికి నడుపు తున్న 4 సర్వీస్‌లను తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్టు. మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ పి పెద్దిరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మచిలీపట్నం సమీపంలో రోడ్డు కల్వర్టు పనులు చేస్తున్న కారణం గా బస్సు సర్వీస్ నిలిపినట్లు వివరించారు. కల్వర్టు పని పూర్తికాగానే బస్సు సర్వీస్ లను మరలా పునరుద్దరిస్తామని, ఈ విషయాన్ని ప్రయాణికులు గమనించాలని కోరారు.

యూరియా కొరతతో రైతుల ఇబ్బందులు

ప్రజాశక్తి-కంకిపాడు : గత 30 ఏళ్ళలో చూడని యూరియా కొరతను చవిచూస్తున్నట్లు కంకిపాడులో రైతులు వాపోతున్నారు. మండలంలో 16 వేల ఎకరాలలో వ్యవసాయం సాగు అవుతుంది. 700 మెట్రిక్ టన్నుల యూరియా కావాల్సి ఉంది. కానీ అధికారుల, పాలకుల వైఫల్యంతో కనీసం కూడా యూరియా దొరకడం లేదు.

చేతులెత్తేసిన సొసైటీ పాలకులు : కంకిపాడు, పునాదిపాడు సొసైటీ లలో అయితే పాలకులు ఏకంగా చేతులేత్తేశారు. కోలవెన్ను, ఉప్పులూరు ఇటీవలే దిగుమతి అయిన ఏమాత్రం సరిపోవడంలేదు. నిజానికి 250 మెట్రిక్ టన్నుల యూరియా సొసైటీల ద్వారా రైతులకు విక్రయించాల్సి ఉన్నా కేవలం 70 మెట్రిక్ టన్నులు మాత్రమే విక్రయించి చేతులు దులుపుకున్నారు. సొసైటీ లు ఉన్నా ఉపయోగం లేకుండా పోయింది. గొడవర్రు, ఉప్పులూరు, ఈడుపుగల్లు, కోలవెన్ను, నెప్పల్లి లలో ఆర్‌బికె కేంద్రాల ద్వారా యూరియా దిగుమతి అయినా అందులో కూటమి నేతలు చెప్పిన వారికే యూరియాను అందిస్తున్నారు. పెద్ద రైతులకు ముందస్తుగా యూరియా ను రికమండ్ చేసి, ట్రాక్టర్లు ద్వారా తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

12న ధర్నా జయప్రదం చేయాలని పిలుపు

ప్రజాశక్తి-చల్లపల్లి : ఈనెల 12వ తేదీన జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ మహమ్మద్ ఖరీదు ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు. స్థానిక బస్టాండ్ సమీపంలో కష్ణాజిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ రేపల్లె పాయింట్ వద్ద కార్మికుల తో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన స్త్రీ శక్తి మహిళా ఉచిత బస్సు పథకం ప్రారంభం వల్ల ఆటో కార్మికులు జీవనోపాధి కోల్పోతారు అన్నారు. ఈనెల 15వ తేదీ నుండి మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తామని చెప్పడంతో ఆటో కార్మికులకు ప్రత్యామ్నయ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీన మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు చల్లపల్లి మండల కన్వీనర్ మహమ్మద్ కరిముల్లా పిలుపునిచ్చారు. స్వతంత్ర ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ముద్రగడ రత్నగిరి, రేపల్లె ఆటో పాయింట్ కోశాధికారి పసుపులేటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పుస్తకాల నిషేధం అప్రజాస్వామికం

ప్రజాశక్తి-గుడివాడ : కాశ్మీర్ సమస్యపై ఏజీ నూరాని రాసిన ది కాశ్మీర్ డిస్ప్యూట్, అరుంధతిరాయ్ రాసిన ఆజాది, వాటితోపాటు తదితరులు రచించిన 23 పుస్తకాలను నిషేధించడాన్ని సాహితీ స్రవంతి గుడివాడ శాఖ ఖండించింది. శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలో సాహితీ స్రవంతి అధ్యక్షులు లంకా సురేంద్ర, కోశాధికారి వై కోటేశ్వరరావు, కార్యదర్శి వీకే కిషోర్, సహాయ కార్యదర్శి ఎం విజయ్ కుమార్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంపై దాడి చేస్తూ ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నదని విమర్శించారు. కాశ్మీర్లోని పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు అమాయకులను ఊచకోత కోస్తే కనీసం బాధితులను పరామర్శించడానికి ప్రధాని కాశ్మీర్లో పర్యటించలేదని, బీహార్లో ఎన్నికల ప్రచారానికి వెళ్లారని ఆరోపిం చారు. అరుంధతి రాయి, నూరానీలు, ప్రజాస్వామికవాదులని, అభ్యుదయ రచయితలని, అటువంటి రచయితలు ప్రజలకు ఇంతవరకు తెలవని కాశ్మీర్లో జరిగిన సంఘటనలను వివరిస్తూ రాసిన పుస్తకాలను నిషేధించటం నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. తక్షణమే ప్రభుత్వం వారు రాసిన పుస్తకాలపై నిషేధాన్ని తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

కొండలమ్మను దర్శించుకున్న యాత్రికులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం 3 వ శుక్రవారం సందర్భంగా భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచే అమ్మవార్లకు పంచామత అభిషేకములు అనంతరం సహస్రనామ కుంకుమార్చన నీరాజన మంత్ర పుష్పములు ఆనంతరం ప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం సాయంకాలార్చన ఆనంతరము పంచహారతులు, నక్షత్ర హారతి, నాగ హారతి,పంచ దీప హారతి, నాగ హారతి, సింహ హారతి, కుంభ హారతి,కర్పూర హారతి ఆనంతరము నీరాజన మంత్ర పుష్పములు నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వాహణ అధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

వైఎస్సార్ విగ్రహం కూల్చివేత

నందిగామలో పంతం నెగ్గించుకున్న టిడిపి

నిరసన తెలుపుతున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ గాంధీ సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని శుక్రవారం తెల్లవారుఝామున రెండు గంటల సమయంలో కూల్చివేశారు. మూడు ప్రోక్లెయిన్లతో విగ్రహం కూల్చి వేశారు. విగ్రహం తొలగించటానికి అడ్డుకున్న వైసీపీ నాయకుడి ఫోన్ ను పోలీసులు లాగేసుకున్నారు. దీంతో గత కొంతకాలంగా ఆ విగ్రహాన్ని పడవేయాలనే టిడిపి ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. శుక్రవారం, శనివారం,ఆదివారం వరుసగా మూడు రోజులు సెలవులు రావడం వల్ల టిడిపి పార్టీ కి కలిసి వచ్చింది. నవరత్నాల పైలాన్ స్థూపాన్ని మునేరు వద్ద గల చెత్త వేసే డంపింగ్ యార్డ్ లో పడేశారు. వైయస్సార్ విగ్రహాన్ని మున్సిపాలిటీలో ఉంచారు. విగ్రహం వివాదం గత కొంతకాలంగా కోర్టులో నడుస్తున్నది. గాంధీ సెంటర్లో గల అన్ని మహనీయుల విగ్రహాల కన్నా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఎందుకు పెద్దగా పెట్టారని గతం నుంచి టిడిపి వాదన చేస్తూనే ఉంది. అన్ని విగ్రహాల పక్కనే రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని పెట్టాలని టిడిపి నాయకులు వాదిస్తున్నారు. దీంతో టిడిపి నాయకులు అధికారం అడ్డుపెట్టుకొని రాజశేఖర్ రెడ్డి విగ్రహం తొలగించి తమ పంతం నెగ్గించుకున్నారు. ఈ క్రమంలో వైసిపి ఆందోళనకు దిగడంతో శాంతిభద్రల దృష్ట్యా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

విధ్వంసకర పాలనకు నిదర్శనం : వైసిపి

మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని దుర్మార్గంగా, అక్రమంగా అర్ధరాత్రి సమయంలో తొలగించడం ఉన్మాద చర్య అని మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు, జిల్లా వైసిపి అధ్యక్షులు దేవినేని అవినాష్ అన్నారు. శుక్రవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని గాంధీ సెంటర్లో తొలగించడంపై పట్టణంలోని వైసీపీ కార్యాలయం నుండి ర్యాలీగా గాంధీ సెంటర్ వచ్చి ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలోని విగ్రహాన్ని పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ గెలిచిన పది రోజులకే గాంధీ సెంటర్ అభివృద్ధి శిలాఫలకాలు ధ్వంసం చేశారన్నారు. సంవత్సర కాలంలో నందిగామ నియోజకవర్గంలో అడ్డగోలుగా వేలాది లారీలతో ఇసుక అక్రమ రవాణా చేస్తూ డబ్బు సంచులు పోగు చేసుకుంటున్నారని విమర్శించారు.. రాఘవాపురం కొండ అక్రమ మైనింగ్ చేస్తూ అక్రమ సంపాదనకు సహకరిస్తున్నారని తెలిపారు. వందలాది వైసిపి నాయకులు కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఇంచార్జ్ స్వామి దాసు, పునూరు గౌతమ్ రెడ్డి పాల్గొన్నారు.

వైసిపివే విగ్రహ రాజకీయాలు : సౌమ్య

మొండితోక సోదరుల ఐదేళ్ల పాలన మొత్తం విగ్రహాల చుట్టూ నడిపారని, అప్పుడు జాతీయ నాయకులు, దేశ నేతల విగ్రహాలను అర్ధరాత్రి పూట జెసిబిలతో కూల్చి, వాటిని మున్సిపల్ కార్యాలయం పక్కన పడేశారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. గాంధీ సెంటర్‌లో చట్టబద్ధంగా విగ్రహాన్ని తొలగిస్తే వైసీపీ నాయకులు ఎందుకు గగ్గోలు పెడుతున్నారని ప్రశ్నించారు. గతంలో విగ్రహాల చుట్టూ రాజకీయాలు నడిపిన వారే, ఇప్పుడు చట్టబద్ధ చర్యలను ప్రశ్నించడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు.

బుద్ధా వెంకన్న జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం కొత్తూరు తాడేపల్లిలోని వెంకన్న గెస్ట్ హౌస్ లో పశ్చిమ నియోజకవర్గం ఎన్డీఏ కార్పొరేటర్లు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బుద్ధ వెంకన్న కలిసిన వారిలో గుడివాడ నరేంద్ర రాఘవ, మైలవరపు రత్నకుమారి దుర్గారావు , అత్తులూరి ఆదిలక్ష్మి పెద్దబాబు, మరుపిళ్ళ రాజేష్, మహాదేవు అప్పాజీరావు తదితరులు ఉన్నారు. 39వ డివిజన్ మాజీ టీడీపీ అధ్యక్షులు రేగళ్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో రేగళ్ల ఫౌండేషన్ తరపున విద్యాధరపురం సిమెంట్ రోడ్డులో బుద్దా వెంకన్న జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు.. ఈ కార్యక్రమానికి టీడీపీ యువ నాయకులు కాంద్రేగుల రవీంద్ర ముఖ్యఅతిథిగా హాజరై టీడీపీ నేతలతో కలిసి కేక్ కట్ చేశారు. సందర్భంగా స్థానిక నిరుపేద మహిళకు జీవనోపాధి నిమిత్తం కాంద్రేగుల రవీంద్ర కూరగాయల బండిని బహుకరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు బుద్దా ప్రదీప్, వేమూరి మల్లికార్జునరావు, కామా దేవరాజ్, సతీష్ రెడ్డి, రెంటపల్లి రవికుమార్, లంకలపల్లి ప్రసాద్, పూల దుర్గారావు, షరీఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని చిన్ని నాగమణికి రూ.20 వేలను నాదెళ్ల చెన్నకేశవరావు లబ్ధిదారులకు చెక్కు రూపంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ చేరువు నీటి సంఘం అధ్యక్షులు సాంబశివరావు,చావా భాస్కరరావు, వార్డు సభ్యులు వలరాజు, రామారావు (రంగా) పాల్గొన్నారు.

శాకాంబరీగా దర్శనం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణ సమీపంలోని విఎస్‌పిజేఎల్ఎం క్వార్టర్స్ సమీపంలో గల శ్రీ నాగ సత్యమ్మ అమ్మవారు శాకంబరిగా దర్శనమిచ్చారు. శ్రావణ మాస ఉత్సవాలలో భాగంగా వరలక్ష్మి శుక్రవారం పురస్కరించుకొని ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలను అనంతరం వివిధ రకాల కూరగాయలు, పండ్లతో ఆలయ అర్చకులు టి ఎల్ ఎన్ ఆచార్యులు, కష్ణ భరద్వాజ్ లు అమ్మవారికి శాకాంబరి అలంకారం నిర్వహించారు. జేఎల్ఎం ఇన్చార్జ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వి ఎస్ పి జేఎల్ఎం ఉద్యోగులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దళిత యువకుడిపై దాడికి ఖండన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: తిరుపతిలో భూమన అనుచరులు దళిత యువకుడిపై చేసిన దాడిని ఖండించిన టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం శ్రీరఘురాం ఖండించారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తిరుపతిలో భూమన కరుణాకర్‌రెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో వైసీపీ అనుచరులు ఒక దళిత యువకుడిపై చేసిన క్రూరమైన దాడిని ఖండించారు. ఈ దాడి దళిత సమాజం మీద వైసీపీ నాయకత్వం చూపిస్తున్న దమనకాండకు నిదర్శనమన్నారు. తిరుపతిలో భూమన కుమారుడు అభియన్‌రెడ్డి కార్యాయలంలో వైసీపీ రౌడీలు ఒక దళిత యువకుడిని బంధించి, స్పృహ కోల్పోయే వరకు క్రూరంగా కొట్టారు, ఈ దారుణ ఘటనను వీడియో తీసి, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తూ, బాధితులను భయపెడుతున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, భూమన లాంటి వారి రౌడీయిజం, అక్రమాలను సహించే ప్రసక్తే లేదని అన్నారు.

ఇంద్రకీలాద్రిపై సందర్శకుల రద్దీ

ప్రజాశక్తి-విజయవాడ సిటీ:

ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో మూడో శుక్రవారం శ్రావణమాస శోభ నెలకొంది. దుర్గమ్మ ముఖమండపం అంతరాలయం తో పాటు అన్ని ఉపాలయాలను అత్యంత శోభాయమానంగా తీర్చిదిద్దారు. బెజవాడ కనకదుర్గమ్మ వరాలిచ్చే వరలక్ష్మి దేవి అలంకారంలో యాత్రికులకు దర్శనమిచ్చారు. శ్రావణ శుక్రవారం,రెండో శనివారం నాడు రాఖీ పౌర్ణమి మరియు ఆదివారం వరస సెలవు దినాలు కలిసి రావడంతో దుర్గమ్మ దర్శనార్థం సుదూర ప్రాంతాల నుంచి యాత్రికులు భారీ స్థాయిలో తరలివచ్చారు.. దీంతో రూ. 100, 300, 500 టికెట్ల విక్రయాలను నిలిపివేసి అన్ని క్యూలైన్లను ఉచిత దర్శనాలుగా పరిగణించి యాత్రికులకు శీఘ్ర దర్శనం కల్పించారు. క్యూలైన్ల మధ్యలో మంచినీరు, మజ్జిగని నిరంతరాయంగా పంపిణీ చేసి యాత్రికుల దాహార్తి తీర్చారు. ఇక దుర్గమ్మ సన్నిధిలో ఈనెల8 నుంచి 10వ తేదీ వరకు మూడు రోజులపాటు పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నారు. దుర్గమ్మ సన్నిధిలో పవిత్రోత్సవాల సందర్భంగా అన్ని ఆర్జిత సేవలను నిలిపివేసినట్లు దేవస్థానం ఈవో సీనా నాయక్ ప్రకటన విడుదల చేశారు.

'స్మార్ట్ పెట్టుబడి - సురక్షితమైన భవిష్యత్తు' పై సదస్సు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ , నేషనల్సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ భాగస్వామ్యంతో సెక్యూరిటీస్ అండ్‌ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా 'స్మార్ట్ పెట్టుబడి-సురక్షితమైనభవిష్యత్తు వైపు' అనే అంశంపై జరిగిన సదస్సు విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు కె.రాజేష్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సదస్సును రీజినల్ ఇన్వెస్టర్ సెమినార్ ఫర్ అవేర్నెస్ సంస్థ విజయవంతంగా నిర్వహించిందన్నారు. ఈ అవగాహన కార్యక్రమానికి 800 మందికి పైగా పెట్టుబడిదారులు హాజరయ్యారని, ఇందులో 70 శాతం మంది మహిళలు పాల్గొన్నారనీ అన్నారు. విశాఖలో జరిగిన కార్యక్రమానికి,సెబీ నుండి జి. రామ్ మోహన్ రావు, హాజరయ్యారని అన్నారు. ఆర్థిక అక్షరాస్యత, పెట్టుబడిదారుల రక్షణపై సెబీ యొక్క అచంచలమైన కట్టుబాటును హైలైట్ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని విలువైన సమాచారాన్ని అందించారన్నారు.

స్వర్గపురి రోడ్డులో ఘర్షణ

• కార్ల పార్కింగ్ వ్యవహారంలో వివాదం • ఒకరిపై ఒకరు దాడులు

ప్రజాశక్తి-విజయవాడ: కృష్ణలంక 22వ డివిజన్ స్వర్గపురి రోడ్డులో రెచ్చిపోయి కొట్టుకున్నారు. కార్ ట్రావెల్స్‌కు చెందిన ఒకరికి తల పగిలి, విపరీతంగా రక్తం కారింది. మరో ఒకరిద్దరికి తీవ్రంగా దెబ్బలు తగిలాయి. దాదాపుగా గంట సేపు ఈ రోడ్డులో బీభత్సం సృష్టించారు. యుద్ధ వాతావరణం నెలకొన్నది. ఒకరిపై మరొకరు అరుపులు, కేకలతో స్వర్గపురి రోడ్డు దద్దరిల్లింది.ఏమి జరుగుతుందోనని స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళన చెందారు. కార్ ట్రావెల్స్‌కు చెందిన ఒక యువకుడిని ఒక షాపుకు చెందిన వారు తీవ్రంగా కొట్టడంతో, ట్రావెల్స్ అతనికి తలపగిలింది. దీంతో ట్రావెల్స్ నిర్వహుకులు భారీ సంఖ్యలో ఏకమై, కొట్టిన వారిపై తిరగబడ్డారు. ఈ క్రమంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి, వివాదానికి మూలకారణమైన రెండు గ్రూపులక చెందిన వారిని పోలీసు జీపులో ఎక్కిచుకొని స్టేషన్‌కు తరలించారు. స్టేషన్ సిఐ నాగరాజు జరిగిన ఘటనపై ఇరు వర్గాలకు చెందిన వారిని పిలిపించి, ఘర్షణకు గల కారణాలను అడిగి తెలుసుకొని, తల పగిలిన యువకుడిని వైద్యశాలకు తరలించి, వైద్య చికిత్సలు అందిస్తున్నారు. తల పగలకొట్టిన వారిపై సిఐ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈఘర్షణకు మూల కారణం కార్లు పార్కింగ్ ప్లేస్ వద్ద చోటు చేసుకున్న ఘటనే వీటన్నింటికీ మూల కారణమని తెలిసింది. విజయవాడ నుంచి హైదరాబాద్ రూట్‌కు పదులు సంఖ్యలో కార్లను ఇక్కడ నుంచే నడుపుతుంటారు. పిఎన్ బస్‌స్టేషన్ ఎదురు ప్రధాన రహదారి దిగువన స్వర్గపురి రోడ్డు- ఫీడర్ రోడ్డు కూడలిని కేంద్రంగా చేసుకొని బాడుగకు కార్ట్ ట్రావెల్స్‌ను నడుపుతుంటారు. స్వర్గపురి రోడ్డు రెండు, మూడు అడ్డరోడ్డుల పరిధిలో పదులు సంఖ్యలో కార్లను పార్కింగ్ చేస్తుంటారు. అలాగే ఫీడర్‌రోడ్డులో కూడా కార్లను నిలుపుదల చేసి హైదరాబాద్‌కు ఫ్యాసింజర్స్‌ను ఎక్కించుకుంటారు. ప్రధాన రహదారి దిగువ ఫీడర్ రోడ్డు - స్వర్గపురి రోడ్డు కూడలి ప్రాంతంలో కార్ ట్రావెల్స్ రద్దీ విపరీతంగా ఉంటుంది. ఈ క్రమంలో స్వర్గపురి రోడ్డులోని మొదటి అడ్డరోడ్డులో ఒక షాపు ముందు కార్లపార్కింగ్ వ్యవహారంలోచోటు చేసుకున్న వివాదం చివరకు ఒక యుద్ధ వాతావరణానికి దారితీసింది. ట్రావెల్స్ వ్యవహారం స్వర్గపురి రోడ్డులో వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. అటు ఫీడర్‌రోడ్డు, ఇటు స్వర్గపురి రోడ్డులో కార్లు పార్కింగ్ చేస్తూ, భారీ ఎత్తున వ్యాపారం చేస్తూ ఈ ప్రాంతం అంతా రద్దీకి, గొడవులకు కేంద్ర బిందువుగా మారిందని స్తానిక ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. దీనిపై అటు ఆర్టీసి, ఆర్‌టిఒ, పోలీసులు మిన్నకుండి పోవడంతో ఆంతర్యం ఏమిటనే దిశగా చర్చ జరుగుతుంది.

కొండలమ్మ ఆలయ చైర్మన్‌గా మోహన్...?

ఎంఎల్‌ఏ రాముతో మోహన్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : శ్రీ కొండలమ్మ అమ్మవారికి సేవను చేయాలంటే అదష్టం ఉండాలి. అలాంటి ఆశీస్సులు టీడీపీలో ఒక యువ నాయకుడికి లభించాయి. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు అత్యంత సన్నిహితంగా ఉండే అనుచరుడు గుడ్లవల్లేరు మండలంలోని చింతలగుంటకు చెందిన ఈడె వెంకట విష్ణు మోహన్‌రావు(మోహన్)కు శ్రీ కొండలమ్మ ఆలయ చైర్మన్ పదవి దక్కుతుందన్న ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల నుంచి నేటి వరకు ఎమ్మెల్యే అడుగుజాడల్లోనే నడుస్తూ...ఆయన చెప్పిన మాటే పరమావధిగా అడుగులు ముందుకు వేస్తున్న యువకుడికే కొండలమ్మ ఆలయ చైర్మన్ పదవి వరించనుందన్న ప్రచారం ఊపందుకుంది. వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి ఆలయం జిల్లాలోనే రూ.కోటి వార్షికాదాయం వచ్చే ప్రముఖ అమ్మవారి ఆలయంగా ఈ గుడికి ప్రత్యేకత ఉంది. ఈ ఆలయానికి ధర్మకర్తల మండలి విషయంలో ఎప్పటి నుంచో చైర్మన్ నాదంటే...నాదంటూ టీడీపీ నాయకులు ఎందరో పోటీ పడుతూ వచ్చారు. కాని ఎమ్మెల్యే రాము తాను మాట ఇచ్చిన యువకుడికే ఆ పదవిని కట్టబెట్టపోతున్నారన్న వాదనలు వినబడుతున్నాయి. ఈ ఆలయ కమిటీకి నోటిఫికేషన్‌ను అధికారులు విడుదల చేయటంతో ఈ ఆలయ చైర్మన్‌పై టీడీపీలో చర్చలు తారాస్థాయికి చేరాయి. అలాగే గుడ్లవల్లేరు మండలంలోని టీడీపీ నాయకుల్లో ఎక్కువ శాతం మంది మద్దతు కూడా మోహన్‌కే మెండుగా ఉంది.

ధర్మకర్తల నియామకానికి దరఖాస్తు చేసుకోండి
ఆకుల కొండలరావు, కొండలమ్మ దేవస్థాన కార్యనిర్వహణాధికారి

దేవదాయ ధర్మదాయ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం ఈ ఆలయ నూతన ధర్మకర్తల మండలి నియామకం నోటిఫికేషన్ జారీ అయ్యింది. శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థాన ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తు చేసుకోవాలి. 20రోజుల లోపు ఆసక్తితో పాటు అర్హత కలిగిన అభ్యర్థులు దేవదాయ ధర్మదాయ చట్టంలో నిర్ణయించబడిన ప్రోఫార్మా ప్రకారం దరఖాస్తులను పంపించాలి.

నేటికీ అందని రేషన్

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం కాసరనేని వారిపాలెంలో పేదలకు అందవలసిన రేషన్ బియ్యాన్ని రేషన్ డీలర్ సెలవులో ఉన్నాడనే నిపంతో ఇప్పటివరకు పంపిణీ చేయలేదు. రేషన్ డీలర్ వ్యక్తిగత కారణాలవల్ల ముందుగానే జూలై నెల 31 తారీఖునే సెలవు పెట్టారని చెప్తున్న అధికారులు ఇప్పటివరకు ఎందుకు రేషన్ ఇవ్వలేకపోయారు అనేదానికి ఎవరి దగ్గర సమాధానం చెప్పడంలేదు. ఈ విషయమై గ్రామ విఆర్వోని వివరణ అడగగా శనివారం నుంచి రేషన్ పంపిణీ చేస్తామన్నారు. ఎనిమిది రోజుల నుంచి రేషన్ బియ్యం కోసం ఎదురుచూస్తున్న పేదవారికి ఎప్పుడు ఇస్తామనే సమాచారం కూడా ఇవ్వలేదు. కానీ ఇప్పటివరకు ఏ ఏర్పాట్లు చేయకుండా అధికారులు కాలం గడుపుతున్నారు.

248వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి : చట్ట ప్రకారం తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 248వ రోజుకు చేరుకున్నాయి. సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల దీక్షలను సీఐటీయూ పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు,నారదాసు సుబ్బారావు ప్రారంభించారు. దీక్షలలో జి.కొండయ్య, కె.హగ్గయ్య, ఉప్పు కాసమ్మ, సిహెచ్.పిచ్చయ్య, వేము రిబ్కాలు కూర్చున్నారు. డిసెంబర్ నాయకులు మాట్లాడుతూ అటు యాజమాన్యానికి ఇటు కార్మికులకు మధ్య ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో వై.సాంబశివరావు, ఎం.గురవయ్య, ఎం.ఆశీర్వాదం, షైక్ ఇస్మాయిల్, డి.నాగ మల్లీశ్వరి, ఈశరమ్మా, ఎం.శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

రేపు చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి- తాడేపల్లి : మంగళగిరి- తాడేపల్లి బాలోత్సవం, రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి, అమరావతి ఐకాన్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక బైపాస్ రోడ్‌లోని అమరావతి ఐకాన్లు ఆదివారం చిత్రలేఖనం పోటీలు, బహుమతి ప్రధానోత్సవ నిర్వహిస్తున్నట్లు ఎంటి ఎంసి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి గాదె సుబ్బారెడ్డి తెలిపారు. 400 మందికి పైగా బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొనడానికి తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగే బహుమతి ప్రధానోత్సవ సభలో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు చెట్టి రామకృష్ణ, బాలోత్సవం ఉపాధ్యక్షులు జి.ఎస్.ఆర్ మోహన్ రావు, రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి కార్యదర్శి జెట్టి శ్రావణి, అమరావతి ఐకాన్ వైస్ ప్రెసిడెంట్ అలహరిశివ సతీష్ కుమార్, రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఫౌండేషన్ చైర్మన్ గోపు నాగ రాజేష్, రోటరీ క్లబ్ తాడేపల్లి ట్రైనర్ చంద్ర ఓబుల రెడ్డి పాల్గొంటారని చెప్పారు. పోటీల్లో విజేతలకు బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సభ్యులు

చేనేత కార్మికులకు సత్కారం

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం కాజ గ్రామంలో జాతీయ చేనేత కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం రాత్రి పదిమంది వద్ధ చేనేత కార్మికులకు సన్మానం నిర్వహించారు. కోస్తాంధ్ర పద్మశాలి సేవా సంఘం జిల్లా అధ్యక్షులు, మొవ్వ ఏ.ఎం.సి.డైరెక్టర్ డాక్టర్ పోలన అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆ గ్రామంలోని భావన ఋషి దేవాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి యూనియన్ తరపున తన వంతు సహకారం అందిస్తానని అశోక్ కుమార్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మోహనకృష్ణ, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

ఆలయాల్లో రద్దీ

ప్రజాశక్తి మొవ్వ : శ్రావణమాసం పౌర్ణమి ముందు వచ్చిన మూడవ శుక్రవారం సందర్భంగా గ్రామాలలో వరలక్ష్మి వ్రతాలు నిర్వహించుకొన్నారు. ఈ సందర్భంగా దేవాలయాల సైతం భక్తులతో సందడిగా మారాయి. కూచిపూడి శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బాలమ్మ వరలక్ష్మీ దేవిగా ప్రత్యేక అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం నుంచి కూచిపూడి, పెదపూడి, యద్దనపూడి, పెడసనగల్లు గ్రామాల నుంచి కాక ఉమ్మడి కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో కళకళలాడింది. అలాగే కూచిపూడి ఏకాంబరేశ్వర స్వామి దేవాలయంలో, పెదపూడి, చినముత్తేవి, అయ్యంకి, నిడుమోలు, కాజ, కోసూరు, మొవ్వపాలెం, మొవ్వ, గూడపాడు దేవాలయాలలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. **ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్** : వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సాయంత్రం పెద్దలు పిల్లలతో కలిసి అందుబాటులో ఉన్న అమ్మవారి దేవాలయాలకు వెళ్లి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు జరిపారు.లక్ష్మీదేవి రూపుల కోసం బంగారం షాపులు, పేరంటాళ్లకు పంచిపెట్టే నిమిత్తం గాజుల షాపులు కొనుగోలుదారులతో రద్దీగా కనిపించాయి. **ప్రజాశక్తి -గుడివాడ** : పట్టణంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా భక్తులు భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని నీలామహల్ రోడ్డు విజయదుర్గా అమ్మవారి దేవస్థానం, గంగా పార్వతీ సమేత శ్రీ గౌరీశంకర స్వామి తదితర దేవాలయల్లో మహాలక్ష్మి అమ్మవారిగా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : చల్లపల్లి మండలం లక్ష్మీపుర ంలోని శ్రీ బాల త్రిపుర సుందరి సహిత శ్రీ లక్ష్మీ నాంచారమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి గాజులతో విశేష అలంకరణ చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ శివ సుబ్రహ్మణ్యం అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు.పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు : శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతాలను ఆచరించి అమ్మవారికి పూజ చేశారు. చల్లపల్లిలోని శ్రీ సంపటాలమ్మ తల్లి, శ్రీ రామలింగేశ్వర చౌడేశ్వరి అమ్మవారు,అన్నపూర్ణాదేవి, శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవార్లను భక్తులు దర్శించుకుని పూజలు చేశారు.

25 ఏళ్లుగా ఉచిత వైద్య సేవలు

- 1999 నుంచి వైద్యం అందిస్తున్న డాక్టర్ వెంకట్రావు
- 2 లక్షల మందికి పైగా రోగులకు వైద్య సేవలు

ప్రజాశక్తి గుడ్లవల్లేరు : వైద్యో నారాయణో హరి అని పెద్దలు అంటారు. వైద్య రంగంలో దేశ స్థాయిలోనే ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్‌గా ఖ్యాతి గడించినా...ఆయనకు తృప్తి లేదు. పుట్టిన తన సొంత గడ్డకు ఉచిత వైద్య సేవలు చేయాలన్న ఉద్ధేశ్యంతో వైద్య శిబిరం కోసం ఒక భవనాన్ని కూడా నిర్మించారు. తనతో పాటు ఎంతోమంది వైద్య రంగంలో హస్తవాసి గల వైద్య నిపుణులను రెండు తెలుగు రాష్ట్రాల నుంచి తీసుకొచ్చారు. వారితో తమ ప్రాంత ప్రజలకే గాక ఉమ్మడి కష్ణాజిల్లాతో పాటు ఏపీ, తెలంగాణాలోని లక్షలాది మంది రోగులకు తన ఉచిత వైద్య సేవలతో అందరి మన్ననలను పొందారు ఆ డాక్టర్. ఆయనే గుడ్లవల్లేరుకు చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు. ఆయన ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు వైద్య శిబిరం 1999లో ప్రారంభమైంది. అప్పట్నించి 25 ఏళ్ల పాటు 2లక్షల మందికి పైగా రోగులకు వివిధ రుగ్మతలకు వైద్య సేవలను అందించారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ, షుగర్, బీపీ, ఆస్తమా, కీళ్లు, నడుము, మెడ నొప్పులు, అరకాళ్లు, అరచేతుల మంటలు, మల బద్ధకం, కామెర్లు, గుండె సంబంధ వ్యాధులు, కడుపు ఉబ్బరం, కిడ్నీలో రాళ్లు, తలనొప్పి, మానిసిక వైద్యం, చర్మ వ్యాధులు, జుట్టు సంబంధ రుగ్మతలు, దంత, నేత్ర, శుక్లాలు, క్యాన్సర్లు, సంతాన లేమి ఒకటేమిటి మరెన్నో రుగ్మతలకు వందలాది మంది ప్రముఖ డాక్టర్లతో వైద్య సేవలు అందిస్తున్నారు డాక్టర్ వెంకట్రావు. పాతికేళ్ల పాటు వైద్య సేవలు అందిస్తున్న ఆయన్ను ఎంతోమంది వందల సార్లు సన్మానించారు.

ఏ చిన్న అనారోగ్యం వచ్చినా...
ఎస్.సుజాత, రోగి(పెద పాలపర్రు)

ఏ చిన్న అనారోగ్యం వచ్చినా డాక్టర్ వెంకట్రావు వద్దకే వస్తాం. ఆయనంటే అంత నమ్మకం. మా ఇంట్లో ఒకడిగా వైద్యం చేయట ంతో బాగా ఆయన హస్తవాసి మాకు దశాబ్దాలుగా నచ్చింది. ఎన్నో హాస్పటల్స్ ఉన్నా ఆయన దగ్గరకే మా ఊరంతా వస్తుంటాం. ఉచితంగా ఇన్నేళ్లు వైద్యం అందించటం ఎవరికీ సాధ్యం కాదు.

రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ వెంకట్రావు

డాక్టర్ వెంకట్రావును సన్మానిస్తున్న దృశ్యం

ఉచిత వైద్యంలో పేదలకే ప్రాధాన్యత...
డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు, ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్

పాతికేళ్లుగా సొంత గడ్డపై అందించిన ఉచిత వైద్య సేవా ప్రస్థానంలో పేదలకు ఎక్కువ ప్రాధాన్యత దక్కింది. పేదలు, మధ్య తరగతి ప్రజలతో ఎక్కువగా నేను మమేకం అవ్వటంతో వైద్యానికి ఇక్కడికే ఎక్కువగా చొరవగా వచ్చి తమ రుగ్మతలకు వైద్య పరిష్కారం పొందుతారు. ఆపదలో ఉన్న వారికి వైద్య సాయం అందించటం అదృష్టంగా భావిస్తాను. అందుకే ఇంత కాలం సేవలు అందించాం. అలాగే ఈ పాతికేళ్ల వైద్య సేవా ప్రస్థానంలో ఎంతగానో సహకరించిన వైద్య యూనవర్సిటీలు, మెడికల్ కాలేజీలు, సూపర్ మల్టీ స్పెషాల్టీ హాస్పటల్స్ యాజమాన్యాలు, ఎంతోమంది డాక్టర్లు, టెక్నీషియన్లకు కృతజ్ఞతలు.

ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని బండిపాలెం గ్రామంలో జయప్రద ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జూన్ 26వ తారీఖున కళ్ల ఆపరేషన్ చేయించుకున్న వారికి జయప్రద ఫౌండేషన్ తరఫున 18 మంది వ్యక్తులకు జయప్రద ఫౌండేషన్ శుక్రవారం గ్రామంలో ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఉచితముగా ఆపరేషన్ చేయించి ఉచిత కళ్లజోళ్ళు ఇచ్చినందుకు జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ రావు కు బండి పాలెం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

251 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఆరోగ్యమే మహాభాగ్యం. జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో 21, 22, 23, 24 వార్డులలో జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 251 మంది వైద్య సేవలు అందించారు. వీరిలో కంటి వైద్యం పొందినవారు 141, దంత వైద్యానకు సంబంధించినది 39 మంది, జనరల్ వైద్య విభాగంలో 71 మంది కి, వైద్య పరీక్షలు నిర్వహించారు జరిపి ఉన్నారు. వీరిలో ఎక్స్ రే 3, ఈసీజీ 14, బ్లడ్, షుగర్ టెస్ట్ 251 మందికి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు గొట్టే నాగరాజు, పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, శిబిరం కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు, ఏఎన్ఎంలు, ఆర్పీలు, ఆశా వర్కర్లు, ఫౌండేషన్ వాలంటీర్లు, వాగ్దేవి కాలేజీ బీఎస్సీనర్సింగ్ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

14లోగా పంటల బీమా చేయించుకోవాలి

ప్రజాశక్తి-వత్సవాయి: ఈ నెల 14వ తేదీ లోపు రైతులు క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని జగ్గయ్యపేట సహాయ సంచాలకులు సి.భవాని అన్నారు. మండలంలోని పెద మోదుగు పల్లి, చీనమోదుగుపల్లి దేశ్ పాలెం మంగోల్లు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ

సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు నానో యూరియా నానో డిఏపి వాడుకోవాలని తెలిపారు. ఖరీఫ్ పంటలు నమోదు అయినందున రైతులందరూ పంట వివరాలను రైతు సేవా కేంద్రాల వద్ద నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి శ్రీను నాయక్, ఉద్యానవన శాఖ అధికారి నీలిమ, దేశ పాలెం సర్పంచి నారాయణ ప్రసాద్ పాల్గొన్నారు.

రెజోనెన్స్‌లో ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక రెజోనెన్స్ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మైలవరం సర్కిల్ సీఐ దాడి చంద్రశేఖర్ మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. మంచి మార్గంలో పయనిస్తూ ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని సూచించారు. రెజోనేన్స్ డైరెక్టర్ కే వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీఈవో కే గౌతమ్, ఏటీఎం గురు ప్రసాద్, ప్రిన్సిపాల్ కే వి జి కె మూర్తి, ఎస్ ఎస్ కె, గౌతమ్ స్కూల్ డైరెక్టర్లు మోహన్ రావు, సురేష్, కృష్ణ కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంథే 2025ను ప్రారంభించిన 'ఆకాశ్'

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విద్యార్థుల ఆశయాలను విజయాలుగా మారుస్తూ 16 విజయవంతమైన సంవత్సరాలను పూర్తి చేసుకున్న ప్రఖ్యాతి పొందిన టెస్ట్ ప్రిపరేటరీ సంస్థ ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ తన ప్రధాన కార్యక్రమంగా ఆంథే 2025 (ఆకాశ్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్) ని ప్రారంభిస్తోందని స్టేట్ హెడ్ జీఆర్ఎస్వీ మూర్తి, ఆర్ ఎస్ జిఎన్ నిశాంత్ మిశ్రా అన్నారు. శుక్రవారం బెంజ్ సర్కిల్ వద్ద ఉన్న ఆకాష్ ఇన్స్టిట్యూట్ ప్రాంగణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సవాళ్లను అధిగమించి నిజమైన సమస్యల పరిష్కారకులుగా ఎదగడానికి నాణ్యమైన విద్యను అందరికీ అందించే లక్ష్యంతో ఆంథే 2025 స్కాలర్షిప్ టెస్ట్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు .రూ.250 కోట్ల విలువైన 100 శాతం వరకు స్కాలర్షిప్లు , ఆకాష్ డిజిటల్, ఇన్విక్టస్ కోర్సులకు - అలాగే రూ.2.5 కోట్ల నగదు బహుమతులు ప్రకటించినట్లు తెలిపారు . వైద్యం లేదా ఇంజనీరింగ్ రంగాల్లో విజయవంతమైన కెరీర్ కలలు కంటున్న విద్యార్థులకు ఆ అవకాశాలను అందిస్తుందన్నారు. నీట్, జేఈఈ, స్టేట్ సీఈటిస్,ఎన్టీఎస్ఈ , ఒలింపియాడ్స్ వంటి పోటీ పరీక్షల కోసం ఆకాశ్ నిపుణుల బోధనతో ఉత్తమ శిక్షణ పొందే మార్గాన్ని ఈ పరీక్ష అందిస్తుందని చెప్పారు. ఆకాశ్ సంస్థ తన నిబద్ధతకు తోడు, ఇప్పుడు "ఇన్విక్టస్ ఎస్" పేరుతో ఒక ప్రత్యేక స్కాలర్షిప్ పరీక్షను ప్రారంభిస్తోందని, జేఈఈ అడ్వాన్స్డ్ ప్రిపరేషన్ కోసం రూపొందించిన "ఆకాశ్ ఇన్విక్టస్" ప్రోగ్రామ్లో చేరేందుకు 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు అవకాశం కల్పిస్తుందని చెప్పారు. ఈ జాతీయ స్థాయి అర్హత, స్కాలర్షిప్ పరీక్ష ఆగస్టు 24 నుండి 31, సెప్టెంబర్ 7వ తేదీలలో నిర్వహిస్తారని తెలిపారు. మూడు గంటల పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆన్లైన్, ఆఫ్ లైన్ విధానాల్లో అందుబాటులో ఉంటుందన్నారు. దరఖాస్తు ఫీజు రూ.300గా నిర్ణయించారని అన్నారు. ఈ పరీక్షలో అద్భుతంగా ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులకు 100 శాతం వరకు స్కాలర్షిప్లు ఆకర్షణీయమైన నగదు బహుమతులు లభిస్తాయన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్. వి.ఎస్.నరేష్, సెంట్రర్ హెడ్ కే. మహేంద్ర, ఏవోహెచ్ అర్జున్ వడ్డే, గుంటూరు బ్రాంచ్ హెడ్ జి.శేషు దాస్ పాల్గొన్నారు.

11 నుండి ఆలిండియా ఇన్విటేషనల్ వాలీబాల్ టోర్నీ

మాట్లాడుతున్న సిద్ధార్థ అకాడమీ అధ్యాపకులు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ స్వర్ణోత్సవ సంవత్సర కార్యక్రమంగా నిర్వహిస్తున్న ఆలిండియా ఇన్విటేషనల్ టోర్నమెంట్స్ విజయవాడ పి.బి.సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఆగస్ట్ 11న ఉదయం ప్రారంభమవుతాయని, మధ్యాహ్నం జరిగే ప్రారంభసభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విచ్చేస్తారని అకడమిక్ అడ్వైజర్ ఎల్.కె. మోహనరావు, కళాశాల ప్రిన్సిపాల్స్ డాక్టర్ మేకా రమేష్, చుండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ వేమూరి బాబూరావు, పూర్వ శాఖ అధ్యక్షులు, కళాశాల విశ్రాంత వ్యాయామ విభాగాధిపతి అంకమ్మచౌదరి తెలిపారు. శుక్రవారం కళాశాల సెమినార్ హాలులో ప్రెస్ మీట్ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆగస్ట్ 11 నుండి 14 వరకు వాలీబాల్ (స్త్రీ, పురుష జట్లు), ఈ నెల 17 నుండి 20 వరకు బాస్కెట్‌బాల్ (పురుషులు) ఆహ్వాన క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామని ముగింపుసభలో ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడలశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొంటారని చెప్పారు. మీడియా సమావేశంలో క్రీడా విభాగాధిపతి డా.టి.బాలకృష్ణారెడ్డి, పీడీ మార్కండేయులు, ఉపాధి కల్పనాధికారి కావూరి శ్రీధర్, విశ్రాంత వ్యాయామ అధ్యాపకులు డా.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-మైలవరం

లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో శనివారం వాసన్ కంటి ఆసుపత్రి వారిచే స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుందని లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం వారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగుతుందన్నారు. అనుభవజ్ఞులైన డాక్టర్ల పర్యవేక్షణలో అన్ని రకాల కంటి సమస్యలు పరీక్షించి, శుక్లములు, పొరలు గుర్తించిన వారికి ఎన్టీఆర్ వైద్య సేవ నందు ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. మైలవరం మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : పారిశుద్ధ్య కార్మికుల జీతాలు 26 వేల రూపాయలకు తగ్గకుండా చెల్లించాలని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్ధ రాజా అన్నారు. శుక్రవారం 55వ డివిజన్ సానిటరీ కార్యాలయం వద్ద జరిగిన కార్నర్ మీటింగ్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇంటి అద్దెలు, కరెంటు బిల్లులు, నిత్యవసరాలను చెల్లించుకోవాలంటే జీతాల మీద ఆధారపడి జీవించే పారిశుధ్య కార్మికులు చాలీచాలని జీతాలతో చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కనీస వేతనం అమలు చేయకుండానే అరకొర జీతాలతో పనిచేస్తున్న వీరికి మరోపక్క పని భారం కూడా పెరిగిపోయి అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ కనీస వేతనం అమలుపరచకపోవటం దుర్మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎస్కేవ్స్ చలం, ఏఐటీయూసీ నాయకులు పగిడి కత్తుల రాము, మురుగేషన్ రాము, జక్కి జేమ్స్, తుపాకుల ప్రతాప్, తుపాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చెరువులకు జలకళ

ప్రజాశక్తి-వత్సవాయి: మండలంలో గురువారం రాత్రి కురిసిన వర్షాలకి చెరువుల నుండి జలకళ్లాడుతున్నాయి. నిన్నటి వరకు నిండని చెరువులు రాత్రి కురిసిన వర్షానికి ఉండటమే కాకుండా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. చెరువుల వాగులు కాలువలు నిండిపోయాయి. వరి పొలాల్లో లోతట్టు ప్రాంతాలన్నీ నీళ్లు నిలిచిపోయాయి. అంతేకాకుండా లింగాల మునేరుకు వరద నీరు చేరింది ఎగువ ప్రాంతాలో కురుస్తున్న వర్షాలకు వరంగల్ జిల్లా పాకాల చెరువు దగ్గరుంచి వరద నీరు ప్రవహిస్తుంది ఖమ్మం జిల్లా మీదుగా పోలంపల్లి చెక్కు డ్యామ్ నుండి వస్తున్న వరద లింగాల కాజ్వే నుంచి కీసరకు చేరుతుంది. చెరువుల కింద ముమ్మరంగా వరి నాట్లు కోసం దమ్ములు చేస్తున్నారు. సాగర్ కూడా నిండి కాలువలకు నీరు వదలడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ వ్యవసాయ పనిలో నిమగ్నమయ్యారు. పత్తి పొలాల్లో నీరు నిలిచిపోయాయి. మెట్ట రైతులకు ఈ వర్షం ఆశాజనకంగా ఉండటంతో మొక్కలకు జీవం పోసినట్లుగా ఉంటుందని రైతులంటున్నారు.

పౌష్టికాహారం అందజేత

ప్రజాశక్తి జగ్గయ్యపేట: కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కర్లపాటి పూజదీపక్ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు, నిరుపేద మహిళలకు, వయోవృద్ధులకు పదివేల రూపాయల విలువైన పౌష్టికాహారాన్ని శుక్రవారం అందజేసినట్లు ఆ సంస్థ వ్యవస్థాపకులు, ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ నిర్వాహణ కమిటీ సభ్యులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రేయస్సు సిబ్బంది, రాజశేఖర్, రామచందర్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు శక్తి యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: నందిగామ సబ్ డివిజన్ ఎసిపి తిలక్ ఆదేశాల మేరకు జగ్గయ్యపేట సిఐ పి వెంకటేశ్వర్లు నాయకత్వంలో ఎస్ ఐ పి రాజు సహకారంతో నందిగామ శక్తి టీం ఇంచార్జ్ ఎస్ఐ బి అభిమన్యు జగ్గయ్యపేట పట్టణంలోని విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు 'శక్తి యాప్' పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గంజాయి వాడకం మరియు సేవించడం నేరమని, డిజిటల్ అరెస్టు విధానం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతేకాక విద్యార్థులకు చదువు ప్రాముఖ్యత, బాధ్యతాయుతమైన జీవనశైలి గురించి కూడా సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో శక్తి బంద సభ్యులు భాగస్వాములైన వారిని ఉద్దేశించి వివిధ అంశాలపై వివరించారు. మహిళలపై వేధింపులు ఎలా గుర్తించాలి, బాధితులు ఎలాంటి భయాలు లేకుండా పోలీసులను ఎలా సంప్రదించాలి, ర్యాగింగ్ మరియు డ్రగ్స్ వల్ల విద్యార్థుల భవిష్యత్తు ఎలా నాశనమవుతుంది, 'శక్తి యాప్' వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా మహిళల రక్షణ ఎలా మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు వీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.